ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
18-12-2024
బుధవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 100 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



2 లో

# భట్టి వర్సెస్ హరీష్ రావు



తెలంగాణ అప్పులపై అసెంబ్లీలో అధికారవిపక్షాల మాటల యుద్ధం సాగింది. మంగళవారం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే అప్పులపై చర్చ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు మాటపై కౌంటరిచ్చారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. గ్లోబెల్ ప్రచారం చేస్తున్నామన్న మాటలపై మండిపడ్డారు. క్వశ్చన్ అవర్ వేస్టు చేయడం కరెక్టు కాదన్నారు. వాస్తవాలు మాట్లాడాలని హితవు పలికారు డిప్యూటీ సీఎం. రూల్స్ బుక్ బీఆర్ఎస్ హయాంలో తయారు చేశారన్నారు. వారి తీసుకొచ్చిన రూల్స్‌బుక్‌నే తాము అమలు చేస్తున్నామన్నారు.సభ నిబంధనలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉల్లఘించారని ఆరోపించారు డిప్యూటీ సీఎం. సభలో మీరిచ్చిన హామీలు ఏంటని అమలు చేశారని ఏకిపారేశారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఎక్కడ? డబుల్ బెడ్రూమ్ ఎవరికిచ్చారు? ఉద్యోగాలు ఎక్కడ అంటూ ఎదురుదాడికి దిగారు.సభకు సంబంధించిన అంశాలు బయటకు మాట్లాడకూడదంటూ చెప్పడాన్ని తప్పుబట్టారాయన.



# మళ్లీ రంగంలోకి హైడ్రా

✍ జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 17:

కాస్త గ్యాప్ తర్వాత హైడ్రా టీమ్ మళ్లీ రంగంలోకి దిగింది. ఈసారి స్వయంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చి చెరువులను పరిశీలించారు. ఆక్రమణలపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పాత ఇళ్లు, కట్టడాలపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని పేదలకు భరోసా ఇచ్చారు. తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు.హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ మళ్లీ రంగంలోకి దిగారు. హైదరాబాద్ కూకట్‌పల్లి పరిధిలోని కాముని చెరువు, మైసమ్మ చెరువులను పరిశీలించారు. ఈ రెండు సరస్సులను రక్షించడానికి, ఆక్రమణలను తొలగించి ప్రజల పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. జూలై 2024 తర్వాత నిర్మించిన నిర్మాణాలను మాత్రమే కూల్చివేస్తామని రంగనాథ్ స్పష్టం చేశారు.హైడ్రా ఏర్పాటుకు ముందు నిర్మించినవి చట్టబద్ధమైనా, చట్టవిరుద్ధమైనా సరే వాటిని టచ్ చేయబోమని రంగనాథ్ స్పష్టం చేశారు. పాత నిర్మాణాలపై ఎటువంటి చర్యలు తీసుకోబోమని స్థానిక రాఘవేంద్ర కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఇటీవల జరిగిన ఏవైనా ఆక్రమణలు జరిగితే వాటిని తొలగించాలని, చెరువు గట్లను రక్షించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వాసవి సరోవర్ దెవలపర్లు నిర్దేశించిన విధంగా 17 మీటర్ల వెడల్పు నాలా నిర్మించకపోతే..

...మిగతాది 2 లో

# ఛలో రాజ్ భవన్..
## పాల్గొనున్న రేవంత్



✍ జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 17:

పార్లమెంట్ సమావేశాల సందర్భంగా అదానీ వ్యవహారంపై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. ఉభయ సభల లోపలా బయటా నిరసనలు కొనసాగుతున్నాయి. కానీ, ప్రభుత్వం అవేవీ పట్టించుకోవడం లేదు. అయితే, ఈ నిరసనలను దేశవ్యాప్తంగా నిర్వహిచేందుకు ఏఐసీసీ నిర్ణయించింది. ఈ క్రమంలోనే టీపీసీసీ ఛలో రాజ్ భవన్‌కు పిలుపునిచ్చింది.18వ తేదీన బుధవారం ఉదయం 11 గంటలకు టీపీసీసీ ఆధ్వర్యంలో ఛలో రాజ్ భవన్ కార్యక్రమం జరగనుంది. నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర నుంచి రాజ్ భవన్ వరకు ఈ భారీ ప్రదర్శన జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు ఇందులో పాల్గొంటారు. అమెరికాలో గౌతమ్ ఆదానిపై వచ్చిన ఆర్థిక అవకతవకలు, దేశ వ్యాపార, ఆర్థిక రంగాలలో పరువును దెబ్బతీశాయని కాంగ్రెస్ నేతలు అంటున్నారు.ఆదానీపై ఆర్థిక అవకతవకలు, నేరారోపణలు, అవినీతి, మోసం,

...మిగతాది 2 లో

# కేంద్ర సాయంతో ప్రతిష్టాత్మక ఎయిమ్స్‌కు పునాది



- మౌలిక వసతులతో 2019లోనే సేవలు
- రూ.10కే అందరికీ నాణ్యమైన వైద్యం
- టెక్నాలజీ సాయంతో వైద్యరంగంలో విప్లవం
- ఎయిమ్స్ కు మరో 10 ఎకరాల భూమి కేటాయిస్తాం
- ఎయిమ్స్ స్నాతకోత్సవంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు

✍ జయభేరి, అమరావతి :

మెడికల్ సైన్స్‌లో టెక్నాలజీని వినియోగించడం ద్వారా వైద్యరంగంలో అద్భుతాలు సాధించవచ్చని, టెక్నాలజీ ద్వారా రోగుల చెంతకే వైద్య సేవలు అందించడం సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మెడికల్ సైన్స్ ఇప్పుడు మెడ్‌టెక్ సైన్స్ అయ్యిందన్నారు. డీప్‌టెక్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానంపై వైద్య విద్యార్థులు పట్టు సాధించాలని, రోగులు తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప ఆస్పత్రులు రాకుండా వైద్య చికిత్స అందించేలా వైద్యరంగాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దాలని చెప్పారు. మంగళవారం మంగళగిరి ఎయిమ్స్‌లో జరిగిన మొదటి స్నాతకోత్సవానికి హాజరైన ముఖ్యమంత్రి.. ఈ కార్యక్రమానికి హాజరుకావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్నాతకోత్సవానికి హాజరైన వైద్య విద్యార్థులు అందరికీ ముందుగా అభినందనలు తెలిపారు.

...మిగతాది 2 లో

# లక్ష్మీపూర్ లో సిబిఐ మాజీ డైరెక్టర్ జేడి పర్యటన



✍ జయభేరి, జగిత్యాల:

సిబిఐ మాజీ డైరెక్టర్ జేడి లక్ష్మీనారాయణ ,రిటైర్డ్ ఏడిఏ అశోక్ కుమార్ తో కలసి జిల్లా లోని లక్ష్మీపూర్ గ్రామంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామ రైతులు పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలికారు .ఆయన మొదట లక్ష్మీపూర్ వెంకటేశ్వర స్వామి దర్శన అనంతరం స్థానిక లక్ష్మీపూర్ రైతు పరస్పర సహకార సంఘం, లక్ష్మీపూర్ రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆఫీస్, గోదాములని పరిశీలించి అక్కడ రైతులు, స్థానిక సిబ్బందితో సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యాకలాపాల పై అడిగి తెలుసుకున్నారు, అనంతరం గ్రామ పంచాయితీ వద్ద ఏర్పాటు చేసి సమావేశ వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీపూర్ సహకార సంఘం చైర్మన్ పన్నాల తిరుపతి రెడ్డి గారు మాట్లాడుతూ రైతులందరం అశోక్ కుమార్ గారి సూచనలతో ఒక్కో రైతు 2,300 సభ్యత్వం తో 200 మందితో సంఘంగా ఏర్పడి నేడు 570 మంది రైతులు సభ్యులుగా ఒక్కో రైతు షేర్ విలువ సుమారు 23,000 వరకు చేరింది,రైతులంతా కలసి విత్తన ఉత్పత్తి, సంఘం ఆధ్వర్యంలో ఒక ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్ నడుపుతూ తక్కువ

...మిగతాది 2 లో



# తార్నాకలో డిప్యూటీ మేయర్ పర్యటన

✍ జయభేరి, హైదరాబాద్:

సికింద్రాబాద్ నియోజకవర్గంలోని తార్నాక సిరిపురి కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈరోజు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి, కార్పొరేటర్ ఈస్ట్ ఆనంద్ బాగ్ ప్రేమ్ కుమార్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి తార్నాక డివిజన్లోని సిరిపురి నగర్ కాలనీలో పరిశీలన చేపట్టారు.

ఈ సందర్భంగా, భారీ వర్షాల సమయంలో వరద నీరు నిలిచిపోకుండా సాఫీగా వెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, కాలనీలో ఉన్న బాక్స్ డ్రెయిన్ను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని గుర్తించారు. ఈ పనులకు సుమారు రూ. 1.27 కోట్లతో అంచనా వేసినట్లు తెలియజేశారు.కార్యాచరణను వేగవంతం చేసి కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## కేంద్ర సాయంతో ఎయిమ్స్

**రాష్ట్రపతి ముర్ము అందరికీ స్ఫూర్తి :**
ఒడిశాలోని ఒక మారుమూల గ్రామంలోని గిరిజన కుటుంబం నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వచ్చారని, రాష్ట్రపతి స్థాయి వరకు ఎదగడం అందరికీ స్ఫూర్తి దాయకమని ముఖ్యమంత్రి కొనియాడారు. ఉపాధ్యాయురాలిగా ప్రస్థానాన్ని మొదలుపెట్టిన ఆమె ప్రొఫెసర్‌గా, జూనియర్ అసిస్టెంట్‌గా, కౌన్సిలర్‌గా, చైర్‌పర్సన్‌గా, ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా, గవర్నర్‌గా.. ఇలా పలు బాధ్యతలు నిర్వర్తించారని.. దేశానికి ప్రథమ పౌరురాలు అయ్యారని..అంతే పట్టుదలగా కష్టపడితే ఎవరైనా ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని రాష్ట్రపతి నిరూపించారని ముఖ్యమంత్రి అన్నారు.
**ఎయిమ్స్‌కు సంపూర్ణ సహకారం :**
మంగళగిరి ఎయిమ్స్‌కు దేశంలో మరే ఎయిమ్స్‌కు లేనట్టుగా 183 ఎకరాల భూమి ఇచ్చామని, అదికూడా అత్యుత్తమ ప్రాంతాన్ని ఎంపిక చేసి కేటాయించామని ముఖ్యమంత్రి చెప్పారు. భవిష్యత్ అవసరాల కోసం మరింత భూమిని ఇవ్వాల్సిందిగా ఇటీవల ఎయిమ్స్ అధికార వర్గాలు తనను కోరాయని, త్వరలోనే మరో 10 ఎకరాలు ఎయిమ్స్‌కు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. 2018లో తమ ప్రభుత్వ హయాంలోనే ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేశామని, 960 బెడ్లతో రూ.1618 కోట్లతో దీనిని నిర్మించారని.. 9 ఏళ్లలో గుర్తింపు తెచ్చుకోవడం ఆనందదాయకమని చెప్పారు. ఎయిమ్స్‌కు అప్రోచ్ రోడ్లు, జాతీయ రహదారితో అనుసంధానించడం, విద్యుత్ సరఫరా, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని, భవిష్యత్‌లో మరింతగా సహాయ సహకారాలు అందించేందకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి అన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌లో రోగులకు రూ.10కే వైద్య సేవలు అందించడాన్ని ఆయన అభినందించారు. మంగళగిరి ఎయిమ్స్ ప్రస్తుతం ర్యాకింగ్‌లో దేశంలో 8వ స్థానంలో ఉందని, త్వరలోనే మొదటి స్థానంలో ఉండాలనేది తన ఆకాంక్షని చెప్పారు.
**కేంద్రం ఎంతో అండగా ఉంది :**
ఎయిమ్స్, ఐఐటీ, ఐఐఎం, గిరిజన విశ్వవిద్యాలయం, సెంట్రల్ యూనివర్సిటీ సహా పలు కేంద్ర విద్యా సంస్థలను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి నగరాన్ని వచ్చే మూడేళ్లలో దాదాపు రూ. 50 వేల కోట్లు ఖర్చు చేసి అత్యద్భుతంగా నిర్మిస్తామని చెప్పారు. ఎయిమ్స్ స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరవడానికి ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కల్యాణ్‌తో కలిసి గన్నవరం విమానాశ్రయంలో స్వాగతం పలికారు.

## భట్టి వర్సెస్ హరీష్ రావు

అప్పులపై ప్రశ్న అడిగితే ఏడు లక్షల పైబడి ఉన్నాయని తాము చెప్పామని అన్నారు. దీనిపై చర్చకు తాము రెడీ అని అన్నారు. ఇదేక్రమంలో బీఏసీ సమావేశంలో జరిగిన కొన్ని విషయాలు బయటపెట్టారు విక్రమార్క.శాసనసభకు ప్రత్యేక నిబంధనలు ఉన్నాయని బీఆర్ఎస్ సభ్యులు శాసించినట్లు సభ నడవాలంటే కుదరదన్నారు. నిబంధనల ప్రకారమే అందరూ నడుచుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సభలో నినాదాలు చేస్తూ ఫ్లకార్డులను ప్రదర్శిస్తూ హంగామా చేయడం సరికాదన్నారు.బీఏసీ సమావేశంలో స్పీకర్‌ను బీఆర్ఎస్ అవమానించి.. పేపర్లు పడేసి వెళ్లిపోయారని ఆగ్రహించారు. స్పీకర్ అంటే బీఆర్ఎస్ నేతలకు గౌరవం లేదని మండిపడ్డారు. మాట్లాడితే సభాపతిపై ఎటాక్ చేయడం సరికాదన్నారు. ఇదే క్రమంలో హరీష్‌రావు మాటలపై స్పీకర్ నొరెత్తారు. సభను చూసేది కేవలం వికారాబాద్ ప్రజలు మాత్రమే కాదని, రాష్ట్రదేశ ప్రజలు చూస్తున్నారని చురక అంటించారు.బీఆర్ఎస్ హయాంలో దాదాపు రూ. 45 వేల కోట్లు బిల్లులు పెండింగ్ పెట్టారన్నారు డిప్యూటీ సీఎం. ఒక్క సివిల్ సప్లైలో రూ.18 వేలకోట్ల బకాయిలున్నాయన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ బిల్లులపై రూ.20 వేల కోట్లను క్లియర్ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతి ధాన్యం గింజను కొన్నామని బీఆర్ఎస్ సభ్యులు చెప్పడాన్ని తప్పుబట్టారు.ప్రస్తుత ప్రభుత్వం రైతులకు మూడు రోజుల్లో డబ్బులు చెల్లిస్తున్నామని వెల్లడించారు. పదేళ్ల ప్రభుత్వంలో మీరు ఇచ్చారంటూ ఎదురుదాడికి దిగారు. ఈ సమావేశాలు ముగిసే లోపు అప్పులపై సభలో చర్చ పెట్టాలని ఎమ్మెల్యే హరీష్‌రావు సభను డిమాండ్ చేశారు.

## మళ్లీ రంగంలోకి హైడ్రా

ఆ నిర్మాణాన్ని కొనసాగించవద్దని ఏవి రంగనాథ్ స్పష్టం చేశారు. కాముని చెరువు, మైసమ్మ చెరువు మధ్య ఈ నాలా కీలకమైన లింక్‌గా పనిచేస్తుందని వివరించారు. అలాగే ఈ చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్‌ను హెచ్ఎండీఏ అభివృద్ధి చేస్తోందని రంగనాథ్ చెప్పారు.రంగనాథ్ అక్కడ ఉండగానే.. చెరువులో ఉన్న గుర్రపుడెక్కను తొలగించడానికి యంత్రాలు వచ్చాయి. జీహెచ్ఎంసీ అధికారులు వాటిని తీసుకొచ్చారు. అయితే.. ఈ ప్రక్రియలో చెరువు కట్టలోని కొంత భాగాన్ని అనుకోకుండా తొలగించారు. దాన్ని కూడా రంగనాథ్ పరిశీలించారు. కట్టను సంరక్షించడానికి వెంటనే దిద్దుబాటు చర్యలు తీసుకుంటామని అధికారులు రంగనాథ్‌కు హామీ ఇచ్చారు.
హైడ్రా ఏర్పాటుకు కొన్ని ఘటనలు జరిగాయి. వాటికి సంబంధించి అప్పటి కేసుల ప్రకారం చర్యలు ఉంటాయి. వాటితో హైడ్రాకు సంబంధం లేదు. హైడ్రా ఏర్పాటైన తర్వాత జరిగిన ఆక్రమణలను మాత్రమే తొలగిస్తున్నాం, బాధ్యులపైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని.. ఏవి రంగనాథ్ వివరించారు. పుకార్లను నమ్మి పేదలు ఆందోళన చెందవద్దని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారమే తాము నడుచుకుంటామని వివరించారు.

## సిబిఐ మాజీ డైరెక్టర్ జేడి పర్యటన

ధరకు ఎరువులు అందించడంతో పాటు, నాబార్డ్ నిధులతో ఒక గోదాము సైతం నిర్మించుకున్నాం, అదే విధంగా లక్ష్మీపూర్ బ్రాండ్ పేరుతొ రైతులు పండించిన దాన్యాన్ని బియ్యంగా చేసి వినియోగదారులకు అందించే ప్రయత్నం చేస్తూ, ఇక్కడి రైతుల సమస్యలపై పోరాడుతున్న సమయంలోగత ప్రభుత్వాలు కక్ష గట్టి రైతులని విచ్చిన్నం చేసే ప్రయత్నం చేసిన సందర్భాలు ఉన్నాయని అన్నారు,అనంతరం మాజీ ఏడిఏ అశోక్ కుమార్ గారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో రైతులు సంఘాటీతం అయి ముందుకు వెలుతూ రైతులను పీడిస్తున్న అవినీతి అధికారులను ప్రశ్నిస్తూ ముందుకు వెళ్లాలని, రైతులను లంచాల పేరుతొ వేదిస్తున్న అధికారులకు ఇప్పుడు బాగున్నా ఎప్పుడో ఒకసారి ఆ ఉసురు తగులుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జేడి లక్ష్మినారాయణ గారు మాట్లాడుతూ స్థానిక రైతులు సంఘంగా ఏర్పడి ముందుకు వెళుతున్న తీరు ప్రశంసనీయం అని,దేశంలో ఆదర్శ గ్రామాలుగా ఉన్న అంకాపూర్, ములుకనూరు లకు దీటుగా లక్ష్మీపూర్ నిలుస్తుందని, ఇక్కడి రైతులు ఇంకా ముందడుగు వేసి తాము పండించిన పంటలను ఆహార ఉత్పత్తులుగా మార్చేందుకు ఫుడ్ ప్రాసేసింగ్ ఇండస్ట్రీ వైపు ద్రుష్టి సారించడం తో పాటు, సేంద్రియ వ్యవసాయం వైపు సాగి ఆహార ఉత్పత్తులను బయటి దేశాలకు ఎగుమతులు చేసే విధంగా ముందుకు వెళ్లాలని, నేటి యువత సైతం మద్యం, మొబైల్ మోజు నుండి బయటపడి వ్యవసాయ అనుబంధ రంగాలవైపు దృష్టిసారించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో యూత్ ఫర్ యాంటికరప్షన్ సంస్థ ప్రతినిధి రాజేందర్,రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పర వెంకట్ రెడ్డి, చైతన్య హైస్కులు చైర్మన్ క్యాతం గంగారెడ్డి ,లక్ష్మీపూర్ సహకార సంఘం వైస్ ప్రెసిడెంట్ గర్వందుల చిన్న గంగయ్య, మాజీ వైస్ చైర్మన్ మామిడి తిరుపతి రెడ్డి , డైరెక్టర్ లు కొట్టాల మోహన్ రెడ్డి, నల్ల రాజేశ్వర్ రెడ్డి, గడ్డం లింగారెడ్డి, నాలువాల పోషయ్య ఏలేటి రాజిరెడ్డి, ఏలేటి స్వామి రెడ్డి, గడ్డం తిరుపతి, సంగెపు తిరుపతి, తీపిరెడ్డి తిరుపతి రెడ్డి, కాటిపెల్లి కుమార్, మనోహర్, తిరుపతి, గడ్డం రాజిరెడ్డి,జయంత్,తదితరులు పాల్గొన్నారు.

## ఛలో రాజ్ భవన్..

మనీ లాండరింగ్, మార్కెట్ మనిప్యులేషన్ లాంటి ఆరోపణలు ఉన్నా కేంద్రం పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. అలాగే, మణిపూర్‌లో వరుసగా జరిగిన అల్లర్లు, విధ్వంసాలపై మోదీ సరిగ్గా స్పందించకపోవడం, ఇప్పటి వరకు అక్కడకు వెళ్లకపోవడం లాంటి అంశాలను నిరసిస్తూ, ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం ఛలో రాజ్ భవన్ నిర్వహిస్తోంది టీపీసీసీ. సీఎం రేవంత్ రెడ్డి ఇందులో పాల్గొననుండడంతో పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలి రానున్నారు.

### ఏడు దేశాల ఎన్నికలు చూసిన తర్వాతే

# వన్ నేషన్ బిల్లు

- జేపీసీకి పంపడంపై ఎలక్ట్రానిక్ ఓటింగ్
- బిల్లుకు అనుకూలంగా 220 మంది, వ్యతిరేకంగా 149 ఓట్లు
- ఇప్పుడు దేశంలో అంతటా ఒకే విషయంపై చర్చ సాగుతోంది. అదే వన్ నేషన్ వన్ ఎలక్షన్. ఒకే దేశం ఒకే ఎన్నికలు అనే అంశంపై చాలా రోజులుగా చర్చ సాగుతుండగా.. మంగళవారం ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. రాజ్యాంగం (129సవరణ) బిల్లు 2024, కేంద్ర పాలిత చట్టాల (సవరణ) బిల్లు 2024 పెట్టాలని ప్రభుత్వం ముందుగా జాబితా చేసింది. కానీ ఆ తరువాత తన నిర్ణయాన్ని మార్చుకుంది. ఒకటే బిల్లు ప్రవేశ పెట్టింది. దాని పేరులో సూచించినట్లుగా, ఇది దేశంలో ఎన్నికల గురించి చెబుతుంది.




✍ **జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 17:**

భారతదేశంలో వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, దేశంలోని లోక్‌సభ ఎన్నికలు, పౌర, పంచాయతీ ఎన్నికలు వేర్వేరు సమయాల్లో జరుగుతాయి. అయితే దేశంలో ఒకేసారి అసెంబ్లీ, లోక్‌సభ, పంచాయతీ, పౌర ఎన్నికలు జరగాలని మోదీ ప్రభుత్వం కోరుతోంది.వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు చాలా కాలంగా అధికార బీజేపీ అజెండాలో ఉంది. దీని కోసం కేంద్ర ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 2న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తన నివేదికను 14 మార్చి 2024న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించింది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల ఎన్నికల ప్రక్రియలో మార్పులు తీసుకురావచ్చని కమిటీ నివేదికలో పేర్కొంది.వన్ నేషన్, వన్ ఎలక్షన్ కోసం ఏర్పాటైన కమిటీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా , కాంగ్రెస్ మాజీ నేత గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, చీఫ్ విజిలెన్స్ సభ్యులుగా ఉన్నారు.
కమిషనర్‌గా సంజయ్ కొఠారీని చేర్చారు. దీంతో పాటు న్యాయ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యతలు) అర్జున్ రామ్ మేఘ్వాల్, డాక్టర్ నితేన్ చంద్రలను ప్రత్యేక ఆహ్వానితులుగా కమిటీలో చేర్చారు.ఈ కమిటీ తన నివేదికను సిద్ధం చేయడానికి ముందు, ఈ ప్రక్రియకు వర్తించేలా 191రోజుల పాటు 7 దేశాల ఎన్నికల ప్రక్రియను అధ్యయనం చేసింది. ఈ 7 దేశాల్లో స్వీడన్, బెల్జియం, జర్మనీ, దక్షిణాఫ్రికా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, జపాన్ ఉన్నాయి.కాంగ్రెస్ మొదటి నుంచి ఒకే దేశం, ఒకే ఎన్నికలను వ్యతిరేకిస్తోంది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల రాజ్యాంగ మౌలిక స్వరూపంలో పెనుమార్పు వస్తుందని అంటోంది. ఇది సమాఖ్య నిర్మాణానికి సంబంధించిన హామీకి, పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వాదిస్తోంది. కాంగ్రెస్‌తో పాటు, ఆమ్ ఆద్మీ పార్టీ లాంటి మరికొన్ని పార్టీలు సైతం ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాయి.
**బిల్లుకు టీడీపీ మద్దతు**
వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశ పెట్టింది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ లోక్‌సభ ముందు ఈ బిల్లును ఉంచారు. 129వ రాజ్యాంగ సవరణను ప్రతిపాదిస్తూ ఆమోదించాలని చెప్పారు. వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుకు మద్దతు ఇస్తున్నట్టు టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణ దేవరాయలు ప్రకటించారు. ఒకేసారి ఎన్నికలు జరిగితే ప్రక్రియ, పాలనలో స్పష్టత వస్తుందనే విషయం ఏపీలో చూశామన్నారు. ఇది మా అనుభవమని, దేశవ్యాప్తంగా ఇదే జరగాలని కోరుకుంటున్నామని అన్నారు.బిల్లును కాంగ్రెస్, ఎస్పీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆ పార్టీ ఎంపీలు మనీష్ తివారీ, ధర్మేంద్ర యాదవ్ మాట్లాడుతూ ఇది రాజ్యాంగ స్ఫూర్తి విరుద్ధమని విమర్శించారు.
వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును వ్యతిరేకిస్తున్నామని ఆప్ కూడా చెప్పేసింది. ఇది దేశంలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తుందని అభిప్రాయపడ్డారు ఆ పార్టీ ఎంపీలు. దీన్ని ఇక్కడితే ముగిస్తే దేశంలో ద్రవ్యోల్బణం గరిష్ట స్థాయికి చేరుకుటుందన్నారు. 8 రాష్ట్రాల్లో ఏకకాలంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించలేని వారు దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని మాట్లాడుతున్నారని సమాజ్‌వాది పార్టీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను ఏఐఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వ్యతిరేకించారు. ఈ బిల్లు దేశంలోని అన్ని ప్రాంతీయ పార్టీలను నాశనం చేస్తుందన్నారు. ముఖ్యనాయకుడి అహాన్ని సంతృప్తి పరచడానికే దీన్ని ప్రవేశపెడుతున్నారని మండిపడ్డారు.
ఎన్సీపీ శరద్ పవార్ వర్గం ఎంపీ సుప్రియా సూలే వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లును వ్యతిరేకించారు. ఇది సమాఖ్య వ్యవస్థపైనే దాడి అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికలను ఒకటి చేయడం సరికాదన్నారు.రాజస్థాన్‌కు చెందిన సీపీఎం ఎంపీ అమరారామ్ వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును వ్యతిరేకించారు.మిలి బిల్లు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విరుద్ధమని కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ తెలిపారు. దీన్ని తక్షణమే కేంద్రం ఉపసంహరించుకోవాలన్నారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు ఈ బిల్లు దారితీస్తుందన్నారు ఎస్పీ నేత ధర్మేంద్రయాదవ్. ఈ ఎన్నికలు నియంతృత్వానికి దారి తీస్తుందన్నారు.ఇది ముమ్మాటికీ రాష్ట్రాల హక్కులను దెబ్బతీయడమేనని టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యానికి వైరస్ లాంటిదని, మనకు కావాల్సింది జమిలి ఎన్నికలు కాదన్నారు. గతంలో నేషనల్ జ్యుడీషియల్ అపాయింట్మెంట్స్ కమిషన్ బిల్లును చర్చ లేకుండా చేసి ఆమోదించిన విషయాన్ని గుర్తు చేశారాయన. ఆ తర్వాత బిల్లును సుప్రీంకోర్టు కొట్టివేసిందన్నారు.ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టడానికి ఓటింగ్ నిర్వహించింది. బ్యాలెట్ విధానంలో ఓటింగ్‌ను ప్రవేశపెట్టారు స్పీకర్. మెజార్టీ సభ్యులు బిల్లుకు మద్దతు ఇచ్చారు. బిల్లుకు అనుకూలంగా 269 ఓట్లు, వ్యతిరేకంగా 198 ఓట్లు వచ్చాయి. ఓటింగ్ తర్వాత మధ్యాహ్నం మూడుగంటలకు లోక్‌సభ వాయదా పడింది.జమిలి ఎన్నికల బిల్లు జేపీసీకి పంపడంపై కొత్త పార్లమెంటులో ఎలక్ట్రానిక్ ఓటింగ్ జరిగింది. ఎలక్ట్రానిక్ పద్దతిలో జరిగిన ఓటింగ్‌కు 369 ఎంపీలు పాల్గొన్నారు. బిల్లుకు అనుకూలంగా 220 మంది, వ్యతిరేకంగా 149 ఓట్లు వచ్చాయి. దీని తర్వాత వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లుకు సుదీర్ఘంగా సంప్రదింపుల ప్రక్రియ కొనసాగనుంది.ఈ బిల్లులో కీలకమైన అంశం మరొకటి ఉంది. ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు జరిగి రెండేళ్ల తర్వాత ప్రభుత్వం కూలిపోతే, మిగిలిన మూడేళ్లకు తదుపరి ప్రభుత్వం ఉంటుందన్నారు. ప్రతీ ఐదేళ్లకు లోక్‌సభతోపాటు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగడమే ప్రధానమైన పాయింట్.

> మెజార్టీ సభ్యులు బిల్లుకు మద్దతు ఇచ్చారు. బిల్లుకు అనుకూలంగా 269 ఓట్లు, వ్యతిరేకంగా 198 ఓట్లు వచ్చాయి. ఓటింగ్ తర్వాత మధ్యాహ్నం మూడుగంటలకు లోక్‌సభ వాయదా పడింది.జమిలి ఎన్నికల బిల్లు జేపీసీకి పంపడంపై కొత్త పార్లమెంటులో ఎలక్ట్రానిక్ ఓటింగ్ జరిగింది. ఎలక్ట్రానిక్ పద్దతిలో జరిగిన ఓటింగ్‌కు 369 ఎంపీలు పాల్గొన్నారు. బిల్లుకు అనుకూలంగా 220 మంది, వ్యతిరేకంగా 149 ఓట్లు వచ్చాయి. దీని తర్వాత వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లుకు సుదీర్ఘంగా సంప్రదింపుల ప్రక్రియ కొనసాగనుంది.

**బిల్లుకు జేడీయూ మద్దతు**
వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లుపై జేడీయూ ఎంపీ సంజయ్ కుమార్ ఝా మాట్లాడుతూ.. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను కలిపి నిర్వహించాలని.. పంచాయతీ ఎన్నికలు వేర్వేరుగా జరగాలని మేము ఇంతకుముందు చెప్పాం. ఈ దేశంలో ఎన్నికలు ప్రారంభమైనప్పుడు ఒకే దేశం ఒకే ఎన్నిక ఉండేది. 1967లో కాంగ్రెస్ రాష్ట్రపతి పాలన విధించినప్పటి నుంచి పరిస్థితి మారిపోయింది."
కాంగ్రెస్, బీజేపీపై శిరోమణి అకాలీదళ్ ఆగ్రహం
వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లుపై శిరోమణి అకాలీదళ్ ఎంపీ హర్‌సిమ్రత్ కౌర్ బాదల్ మాట్లాడుతూ.. "చర్చించాల్సిన అంశాలు చర్చకు రాకుండా పక్కదారి పట్టించేందుకే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు తెచ్చారు. సభను సక్రమంగా నడపాలని ప్రభుత్వం కానీ కాంగ్రెస్ కానీ కోరుకోవడం లేదు. ఎవరికి కావాల్సిన ఫీడ్ వాళ్లకు దొరుకుతుంది. వన్ నేషన్ వన్ ఎలక్షన్ నుంచి ఎవరికి ఉద్యోగాలు వస్తాయి?" అని ప్రశ్నించారు.

---

# రైతు భరోసాకు లిమిట్

## 7 ఎకరాలు లేదా 10 ఎకరాలు..!

- ప్రభుత్వానికి కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సు
- ప్రజాప్రతినిధులు ఐఏఎస్ ఐపీఎస్ గ్రూప్ 1 ఆఫీసర్లకు వద్దు
- గతంలో మాదిరి రాళ్లు రప్పలు చెట్టు పుట్టలు రోడ్లకు ఇవ్వొద్దు?
- కేవలం సాగు భూములకే ఇవ్వాలని సూచనలు..
- సబ్ కమిటీ సిఫార్సులపై అసెంబ్లీలో చర్చించనున్న ప్రభుత్వం




✍ **జయభేరి, హైదరాబాద్ :**

రైతు భరోసాకు తప్పనిసరిగా లిమిట్ పెట్టాలని ప్రభుత్వానికి కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసింది. గతంలో మాదిరి దుబారా జరగకుండా, పక్కా నిబంధనలతో పథకాన్ని అమలు చేయాలని సూచించింది. రైతు భరోసాపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. అందులో పలు కీలక సిఫార్సులు చేసినట్టు తెలిసింది. రైతు భరోసాకు సీలింగ్ పెట్టాలని ప్రభుత్వానికి సబ్ కమిటీ సూచించింది. రైతు భరోసా అమలుపై అభిప్రాయ సేకరణ చేపట్టాం. ఎన్ని ఎకరాలు ఉంటే అంతకు పెట్టుబడి సాయం అక్కర్లేదని, పరిమితి పెట్టాలని సూచనలు వచ్చాయి. ఎక్కువ శాతం మంది రైతులు ఏడు, ఏడున్నర ఎకరాల వరకు లిమిట్ పెట్టాలన్నారు. కొంతమంది 10 ఎకరాలు, ఇంకొంత మంది 5 ఎకరాల వరకే ఇవ్వాలన్నారు. అని తెలిపింది. రాష్ట్రంలోని భూకమతాలను పరిశీలిస్తే 5 ఎకరాల వరకు ఉన్న చిన్న, సన్నకారు రైతులే 90 శాతానికి పైగా ఉన్నారని చెప్పింది. అలాగే ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఐఏఎస్, ఐపీఎస్ లతో పాటు గ్రూప్ 1 ఆఫీసర్ల కూ రైతు భరోసా ఇవ్వాల్సిన అవసరం లేదని సిఫార్సు చేసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా కింద ఎకరాకు రూ.7,500 ఇవ్వాల్సి ఉందని కేబినెట్ సబ్ కమిటీ పేర్కొంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు కింద ఎకరాకు రూ.5 వేలు ఇచ్చారు. అది ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు పార్టీ మినహా, ఇచ్చారు. దీంతో ప్రతి సీజన్ కు యావరేజ్గా రూ.7,600 కోట్లు ఖర్చయింది. మరోవైపు చెట్టుపుట్టలు, రాళ్లురప్పలు, హైవేలు, రోడ్లు, వెంచర్లకు, భూసేకరణ కింద పోయిన భూములకు కూడా గత ప్రభుత్వం రైతు బంధు జమ చేసింది. దీంతో వేల కోట్లు వృథా అయ్యాయి. ఇక మీదట ఆ పొరపాట్లు జరగకుండా పక్కాగా సాగు భూములకే రైతు భరోసా అందించాలి. టెక్నాలజీని వాడుకుని ఏ సర్వే నెంబర్ భూముల్లో ఏయే పంటలు వేశారో శాటి లైట్, డిజిటల్ సర్వేలతో గుర్తించి పెట్టుబడి సాయం అందించాలి అని ప్రభుత్వానికి సబ్ కమిటీ సూచించింది.
**సీజన్ కు రూ.7,500 కోట్లు.**
వ్యవసాయ శాఖ లెక్కల ప్రకారం.. ఈ వానాకాలం సీజన్లో 1.39 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో వరి, పత్తి పంటలే ఎక్కువ మొత్తంలో ఉన్నాయి. ఏ రైతు ఎన్ని ఎకరాల్లో ఏయే పంటలు వేశారో ఏఈఓ లు ఇప్పటికే ఆన్ లైన్ లో నమోదు చేశారు. ఒకవేళ ప్రభుత్వం మొత్తం సాగైన భూములకు ఎకరాకు రూ.7,500 చొప్పున రైతు భరోసా ఇస్తే. సీజన్ కు దాదాపు రూ.10 వేల కోట్లు అవసరమవుతాయని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. అలా కాకుండా సీలింగ్పెట్టినా, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఇన్కమ్ ట్యాక్స్పేయర్స్ లాంటి వాళ్లను మినహాయించినా. ఈ మొత్తం తగ్గుతుందని అంటున్నారు. నిబంధనలు పక్కాగా అమలు చేస్తే సరాసరి గతంలో ఇచ్చినంతనే రూ.7,500 కోట్లు సరిపోతాయని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఈసారి వ్యవసాయేతర భూములకు ఎట్టి పరిస్థితుల్లోనూ రైతు భరోసా ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. సాగు భూముల లిస్టులో నుంచి నాన్ అగ్రికల్చర్ భూములను తీసేయనుంది. ఇలా కనీసం 15 లక్షల ఎకరాలు తీసేసే చాన్స్ ఉన్నట్టు తెలిసింది. దీంతో దాదాపు రూ.1,300 కోట్ల నుంచి రూ.1,500 కోట్ల దుబారాను అడ్డుకునే అవకాశం ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగులో లేని రాళ్ల రప్పలు, గుట్టలకు, వెంచర్లకు, ఇండ్లకు, హైవేలకు, రోడ్లకు ఇతరత్రా వాటికి రైతు బంధు కింద ఏకంగా రూ.20 వేల కోట్లకు పైగా చెల్లించినట్టు తెలుస్తున్నది.
**అసెంబ్లీలో చర్చించి నిర్ణయం.**
కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సులపై అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కమిటీ సూచనల మేరకు ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలి? ఎవరెవరికి ఇవ్వాలి?అనే దానిపై ప్రతిపక్షాల సలహాలు, సూచనలు తీసుకోనుంది. ఆ తర్వాతే రైతు భరోసా విధి విధానాలు ఖరారు చేయనున్నట్టు తెలుస్తున్నది. కాగా, సంక్రాంతి తర్వాత రైతు భరోసా జమ చేస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# బిసి కులాలు రిజర్వేషన్లు ఎదిరిచూపు

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 17:



కుల ఘణన జరిగింది ఎప్పుడు, బ్రిటీష్ కాలము 1881లో ఈ కుల ఘణన జరిగినట్టు,విభజించు పాలించు అనే సిద్ధాంతము బ్రిటీష్ పాలన, అయితే దీని రూప కల్పన 1931లో కుల ఘనన జరిగిందని, అప్పుడు కలిసున్న కొన్ని దేశాలు, అవి కలిసి ఉన్నప్పుడు చేసిన సర్వే, కానీ ఈ రిపోర్ట్ యింకా, యిప్పటికి వాడుతున్నట్టు, ఆ రిపోర్ట్ బట్టి కుల ఘనణ చేసినట్టు కొన్ని కులాలకు మాత్రమే కొన్ని సార్లు సర్వేలు చేసినట్టు తెలుస్తుంది,మరియు ఇందులో ముఖ్యముగా వెనుకబడిన కులాలు ఇందులో ప్రపంచ దేశములోని అమెరికాలో చూస్తే కులాల సర్వే లేదు రేస్ యల్ అని వీటిని కౌంట్ ప్రకారము జరుపడము జాతి ఘణనం జరుగుతుంది, మనదేశములో కులగణన జరిగింది, స్వాతంత్రము రాకముందే ఈ కుల ఘణన జరిగిందని,మొదటి సారి కాస్ట్ సెన్సెస్ నిర్వహించింది సెన్ సెస్ తో కూడా కాస్ట్ సెన్సెస్ నిర్వహించడము, ఒక ముఖ్య ఆలోచననే జరిగిందని,పందొ మ్మిది వందల ముప్పది ఒకటి లో వెనుకబడిన తరగతులు యాభైయ్ రెండు శాతమని, ఈ అంచనా యిప్పటికి దేశవ్యాప్తముగా పంధొమ్మిది వందల ముప్పయి ఒకటి జనాభా లెక్కల, ఆధారముగా అంటే, దాదాపు ఎనబయి తొమ్మిది ఏల్ల తర్వాత కూడా ఆ నిర్ణయాలే తీసుకుంటూ వాటి ఆధారముగా నిర్ణయాలు తీసుకుంటున్నారని,సెన్సెస్ ఆక్ట్ పంధొమ్మిది వందల నలుబయి ఎనిమిది ప్రకారము, కులాన్ని లెక్కించాలని లేదని కాని అక్ట్ ప్రకారము పార్లమెంటులో జన ఘణ నము జరిగే అధికారము కేంద్రము కు మాత్రమే సాధ్యమని,ఏ రాష్ట్ర ప్రభుత్వము కూడా జనాభా లెక్కలు జరుపరాదు, భారత దేశ భారత రాజ్యాంగము అనుమతి అయితే జన ఘణనకు, సర్వేకు తేడా ఉందని, జనగణన అంటే మొత్తము యూనివర్స్ అని అన్నియు కలిసి మొత్తము అని అర్థముగా, ఇందులో కొంత మట్టుకు చేసే వాటిని సర్వే రీసర్చు పాపులేషన్ వ్యాలిడిటీ,అని భారత దేశములో స్టాటాటిక్స్ ఘణాంకాల రెండువేల ఎనిమిది చట్ట ప్రకారము,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా యిలా సమాచారాన్ని సేకరించుకోవచ్చు, అని జణ ఘననము రాష్ట్ర ప్రభుత్వాలు జరుపరాదని, కాని సర్వేలు జరిపి అంచనాలకు రావచ్చు, అని పంధొమ్మిది వందల అరువయి ఎనిమిదిలో కేరళ లోని యి ఎమ్ ఎస్ నంబూద్రి పాద్ నాయకత్వములోని,కమ్యూనిస్ట్ ప్రభుత్వము స్వాతంత్ర్యము తరువాత కులాల లెక్కలు తీసినట్టు, జనాభాలో కులాలను స్టడీ చేసిందని ఎందరు ఉన్నారు అని వాల్ల సామజిక ఆర్థిక స్థితి గతులేమి అని, మరియు రెండువేల పది లో భారత పార్లమెంట్ ఏకగ్రీవ తీర్మానము ఆమోధించిందని, అన్ని రాజకీయ పార్టీలు ఏకి భవించి,రెండువేల ఇరువయి మూడు బీహార్ నితీష్ కుమార్ ఆధ్వర్యములో కుల ఘణనము జరిపిందని,అయితే అమెరికా దేశములో రేస్ ను లెక్క వేస్తారు అదే జర్మనిలో రేస్ ను లెక్కవేసినట్టు లేదు ఒక్కో దేశము ఒక్కో విధానము జర్మనిలో ప్రయివేట్ గా సెన్సెస్ కు ఆదేశము చేస్తారు. ఎలాగు నష్టము వస్తదని ఫ్లోజన్ సెన్సెస్ అని పిలుస్తారు పీటర్ డ్రక్కర్ అనే అమెరికన్ ఎకనామీషన్ అతని ఆలోచన ప్రకారము, ఎవరి లెక్కలయితే వేస్తామో, వారినే పాలించగలము, అని అభిప్రాయపడ్డాడు,కాబట్టి ఏది ఏమయినా వెనుకబడిన తరగతులు ఈ 1931 నుండి మొదలైన కుల ఘణన 1977 లో జనతా పార్టీ అధికారములో, మురార్జి దేశాయ్ పంధొమ్మిది వందల డెబ్బది తొమ్మిది లో వెనుకబడిన వర్గాల కోసము మండల కమీషన్ బి పి ఏర్పాటు చేసినట్టు,

ఇందులో దేశ వ్యాప్తముగా రాష్ట్రాల లో మూడు వేల ఏడు వందల నలుబయి మూడు కులాలు, ఉన్నట్టు, ఇందులో బీ సి లు యాభయ్ రెండు శాతము, ఉన్నట్టుగా, ఇందులో ఇరువయి ఏడు పర్సెంట్ మాత్రమే బి సి లకు రిజర్వేషన్లు యిచ్చినట్టు, అంత జనాభాకు సగము మాత్రమే, బి సి లకు యిచ్చినట్టు,ఇక ఒ బి సి, కేంద్రము లెక్క ప్రకారము రెండు వేళ నాలుగు వందల డెబ్బది తొమ్మిది,ఆనాడు కేంద్రము ప్రతీ పాదించినట్టు, తెలుస్తుంది, మరియు ఈ లెక్కల ననుసరించి,రాష్ట్రము ప్రకారము, చూడగా మూడు వేళ ఒక వంద యాభైయ్ కులాలు ఉన్నట్టు అంచనా, ఇది పార్లమెంటు లో కొన్ని కులాలకు రిజర్వేషన్లు యిచ్చినట్టు,తెలుస్తుంది, ఇందులో బి సి నోచుకోలేదని, తెలంగాణ వచ్చాక నూట పన్నెండు కులాలు ఉన్నట్టు రెండువేల ఇరువయి సంవత్సరమున అంచనా వేశారు, మొన్నటి వరకు తెలంగాణ సర్కారు, బిసి లు నూట పన్నెండు కులాలు ఉన్నట్టు అంచనా ఉన్న, బిసి లకు రిజర్వేషన్ గురించి ,యిప్పుడు కొత్తగా నూతనముగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కారు, నవంబర్ ఆరు తెలంగాణ సమగ్ర కులగణన సర్వేకు పూనుకున్నారు, ఇందులో ఈ బీసీలు రాబోయే రోజుల్లో రిజర్వేషన్ల నిమిత్తము ఎలా జరుగబోతుంది, యింకా ఈ బీసిల జాబితాలో ఏ ఏ కులాలు ఉన్నాయి ఎలాంటి రిజర్వేషన్ లు కలుగ జేస్తారు అన్నది విషయము అయినా బి సి కులాలో ఎందరు ఎన్ని కులాలు ఉన్నాయో చూద్దాము, నూట పన్నెండు కులాలు అని వీటిని ఏ బి సి డి ఇ గా గుర్తించారని, బిసి లో :ఏ,బి,సి,డి,ఇ అని నిర్ధారించారు. ఇందులో బిసి ఏ లో రెండువేల ఇరువయి సంవత్సరము వరకు లెక్క ప్రకారము బిసి ఏ నలుబయి మూడు బీసి బిలో ఇరువయి మూడు బీసి సిలో ఒకటి బీసి డీలో ముప్పయి ఒకటి, బీసి ఇ లో పదునాలుగు కులాలు ఉన్నట్టు అంచనా, బిసి కులాలు ఎన్ని యిప్పుడు తెలిసిన వివరాల ప్రకారము ఒక్కో స్థానములో కొన్ని అందుబాటులో ఉన్నాయి. అవి ఏమిటో తెలుసుకుంటే, బీసి ఏ అగ్ని కుల క్షత్రియ బల్లి వాడ బలిజ బెస్త జాలరి గంగవర్ గంగపుత్ర గోండ్ల వన్యకుల క్షత్రియ వన్నె కాపు వన్నె రెడ్డి పల్లికాపు పల్లి రెడ్డి నెయ్యాల పట్టపు బాలసంత బుడ బుక్కల రజక.

దాసరి దొమ్మర గంగి రెద్ల వారు జంగము జోగి కాటి పాపల మేదరి లేదా మొండి రేవు మొండి బండ బండ నాయి బ్రాహ్మణ మంగళ బజంత్రి మహేంద్ర వంశరాజు పిచ్చకుంట్ల పాముల పార్ది పంబల దమ్మలి దమ్ముల దముల పెద్దమ్మ వాండ్లు దేవర వాండ్లు ఎల్లమ్మ వాండ్లు ముత్యాలమ్మ వాండ్లు వీర ముష్టి నెట్టి కోటలవీర బద్రేయ వాల్మీకి బోయ బోయ బేధర్ కిరాటక నిషాది ఎల్లపి ఎల్లపు పెద్దబోయ గుడాలా కంజెర బట్ట కేప్మారే రెడ్డిక మొండి పట్టా నొక్కర్ పారికి మొగ్గల యాట చోపిమెడి కైకడి జోషినంది వాలాస్ వద్దే వడ్డీలు వడ్డీ వడ్డెలు మందుల మొహతార్ కునపులి పాత్ర పాల ఈకరి ఈకిలా వ్యాకులా ఈకిరి నాయని వారు పాలె గారు తొలగిరి కావలి రాజన్నల రాజన్నలు బుక్క అయ్యవారుగోత్రాల కాసి కాపడి సిద్దుల శిక్లిఘర్ సైకిల్ ఘర్ పూసల, బిసి. బి ఆర్య క్షత్రియ చిత్తారి గినియార్ చిత్రకార నఖన్ దేవాంగ గౌడ్ ఈజిగ గౌడ్ గమ్మల కలాలి గుండ్ల శ్రీ శయన సెగడి మా దెక్కల లద్దాఫ్ పింజరి నూర్ బాషా గాండల తెలిక్కుల దేవతి లక్కుల జాంద్రా కుమ్మర కులాల శాలి వాహన కిరకల భక్తుల కైకోలన్ కైకాల సేన్ గుండము సేన్ గుంతర్ కర్ణ చక్తులు కురుబ లేదా కురువు నీల కాంతి పట్కర ఖత్రి పెరిక పెరిక బలిజ పురగిరి క్షత్రియ నేస్సి లేదా కుర్ని పద్మశాలి శాలి శాల్విన్ పట్టుశాలి సేనా పతులు తొగుట శాలి స్వాకుల శాలి తొగటి తొగటన వీర క్షత్రియ స్వకుల సాలి తొగట తొగటి లేదా తొగుట వీర క్షత్రియ విశ్వబ్రాహ్మణ ఔసుల వారు కంసాలి కంచరీ వద్ల వడ్రంగి శిల్పి విశ్వకర్మ లోద్ లోధి లోదా బొందిలి ఆర్యా మరాఠి బ్రహ్మనేతర మరాఠి ఆరా కలీస్ సురభి నాటకాలవారు నీలి బుడుబంజల భుంజ్వా బుద్భుంజా, బీసి,సి క్రైస్తవ మతానికి చెందినవారు.

బీసి, డి అరె కటిక ఆరే సూర్య వంశి భట్రాజులు, చిప్పోళ్ళు, మెర పట్కర్, జింగరి, కభీ, భలిజ, కళావంతుల గానిక కృష్ణ బలిజ దాసరి, బుక్క, మాతుర, మాలి బారే బారియా మారార్ తాంబలి, ముదిరాజ్, ముత్తరాశి, తెనుగోళ్ళ, మున్నూరు కాపు, లక్క మారి, కాపు పస్ని, రంగేజ్, భావసారా, క్షత్రియ, సాదు చెట్టు సాతాని చాత్తదా శ్రీ వైష్ణవ తమ్మలి బ్రాహ్మణేతర్లు ఉప్పర కగర వంజర వంజరి యాదవ ఆరే అరె వాళ్ళు ఆరోళ్లు అయ్యారక నగరలు శూద్ర కులము అగుముడియన్ ఆగుముడియరా అగు ముడి వెల్లాలర్ ఆగుముడి ముడాలియార్ సొండి సూడి వరాల శిష్ట కరణము వీర శైవ లింగాయత్ లింగ బలిజ కురిమి అహిర్ అహిర్ యాదవ్ గోవిలి గౌలి కుళ్ళ కడిగి కుళ్ళే కడిగి చెట్టిపు సారోళ్లు సోమ వంశ క్షత్రియ, బీసి, ఈ అచ్చు కట్టుల వాండ్లు సింగళి సింగము వాళ్ళు అచ్చు పానీ వాళ్ళు అచ్చు కట్టు వారు అచ్చు కట్ల వాండ్లు అత్తర్ సాయబులు అత్త రోలు దోభి దోభిముసల్ మాన్ తురక సాకల చాకల్స్ ముస్లీమ్ రజక ఫకీర్ ఫకీర్ బుడ బుక్కి ఘంటి ఫకీర్ ఘంటా ఫకీర్లు తురక బుడబుక్కి దర్వేష్ ఫకీర్ గారడీ ముస్లిం గారిడి సాయేబులు పాముల వాళ్ళ కాణి కట్టు వాళ్ళు గారడోళ్లు గారడీగా గాసంగి ముస్లిం ఫకీర్ సాయబులు గడ్డి ఎలుగు వాళ్ళు ఎలుగు బంటు వాళ్ళు ముసల్ మాన్ కీలు గుర్రాలవాళ్లు హజ్జీమ్ నాయి నాయి ముస్లీమ్ నవీద్ లబ్బి లబ్బయ్ లబ్బాన్ లబ్బా ఫకీర్లు బోర్ వాలే డీరా పకీర్లు బొంతల ఖురేషి, అనే కులాలు ఉన్నట్టు తెలిపారు. అయితే వీటి ప్రకారము ప్రభుత్వము ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేసినట్టు రిటయిర్డ్,అయి ఏ ఎస్ అధికారి పూసాని వెంకటేశ్వరావు ను చైర్మన్ గా నియమించినట్టు,తెలుస్తున్నది కాంగ్రెస్ పరిపాలనలోకి రాకముందు యిచ్చిన హామీ ప్రకారము బిసిలకు నలుబయి రెండు శాతము యిస్తామని మొన్నటి ఎలక్షన్లో చెప్పారని,కనుక బీసిల ఆశ రేపటి రోజున తప్పక రిజర్వేషన్ పెంచుతారని, ఇప్పటికే తక్కువ జనాభా ఉన్న ఓసికి పది శాతము ఇస్తూ, ఈ బీసి రిజర్వేషన్లు యిచ్చి యాభైయ్ రెండు శాతము ఉన్న బిసిలకు ఇరువయి తొమ్మిది రిజర్వేషన్లు ఇవ్వడము ఏమిటని, బిసిల ఆవేదన, అని ముందు ముందు కుల ఘనణ తర్వాత ఎలాగయినా బిసిల గురించి సరి అయిన నిర్ణయము ప్రభుత్వము తీసుకుంటదని బిసిల ఆలోచన,సర్కారు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే అంటున్న బిసి ప్రజలు..

**శోభన్ బాబు**
**సీనియర్ రిపోర్టర్, సెల్ : 81062 61026**



## సపాయి కార్మికులను అరెస్ట్ హేయమైన చర్య

- పెండింగ్ జీతాలు వెంటనే ఈ ఇవ్వాలి
- మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలి
- సిద్దిపేట జిల్లా సిఐటియు అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 17 :

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు జరిపి, ప్రతి నెల వేతనాలు ఇవ్వాలని సిద్దిపేట జిల్లా సిఐటియు అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలో అక్రమంగా అరెస్టు చేసిన గ్రామపంచాయతీ కార్మికులను పోలీస్ స్టేషన్లో పరామర్శించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్నాకు అనుమతి ఇచ్చి అక్రమంగా అరెస్టు చేయడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు జరపాలని గ్రామపంచాయతీ కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలని ఈ ఎస్, ఐ పి ఎఫ్, 50 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రత్యేక నిధులు కేటాయించి ప్రతినెల జీతాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు సిఐటియు నాయకులు వెంకట చారి గ్రామపంచాయతీ కార్మికులు నరసింహులు శ్రీనివాస్, ఎల్లం యాదగిరి, నాగరాజు, పోచయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## నాలా కబ్జాకు గురికాకుండా చర్యలు



జయభేరి, ఘట్కేసర్ :

పోచారం మున్సిపల్ పరిధిలోని జోడిమెట్ల వద్ద ఇరిగేషన్ అధికారులతో కలసి నాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. మంగళవారం పోచారం మున్సిపల్ పరిధిలోని జోడిమెట్ల చౌరస్తా వద్ద ఉన్నటువంటి నాలను పరిశీలించారు. హద్దులను గుర్తించి నాలా కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, ఇరిగేశన్ ఏఈ పరమేష్, స్థానిక నాయకులు సామల బుచ్చిరెడ్డి, బిద్దం జగన్మోహన్ రెడ్డి, అకిటి బాల్రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది విష్ణువర్ధన్ రెడ్డి సేవల భేష్

- గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్ రాజ్ పండరి



జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 17 :

న్యాయవాది విష్ణువర్ధన్ రెడ్డి సేవలు భేష్ అని గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చెన్ రాజ్ పండరి ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్ రాజ్ పండరి ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులందరికీ కొత్త సంవత్సరం డైరీలను అందజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్ రాజ్ పాండరి మాట్లాడుతూ విష్ణువర్ధన్ రెడ్డి గత నాలుగైదు సంవత్సరాల నుండి ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్న న్యాయవాదులు అందరికీ ఉచితంగా డైరీలను , బ్యాగులను అందజేస్తూ, ఎన్నో సామాజిక కార్యక్రమాలను చేస్తున్నారని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## వర్గల్ మండలంలో బీజేపీ బూత్ కమిటీల నియామకం

- వర్గల్ మండల భాజపా అధ్యక్షుడు బాల్ రెడ్డీ



జయభేరి, వర్గల్, డిసెంబర్ 17 :

భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, వర్గల్ మండలంలో మండల అధ్యక్షులు టేకులపల్లి బాల్ రెడ్డి అధ్యక్షతన అన్ని గ్రామాల బీజేపీ బూత్ కమిటీల నియామకం మరియు సవరణ కార్యక్రమం లో భాగంగా నేడు సితారంపల్లి మరియు అంబర్పేట్ గ్రామాలలో అధ్యక్షులు మరియు పూర్తి స్థాయి కమిటీ వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎల్లు రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి పంజాల వెంకటేష్ గౌడ్, పంపరి రమేష్, సభ్యత్వ కన్వీనర్ బి తిరుపతి రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## కార్య సిద్ది ఆంజనేయ స్వామి పునః ప్రతిష్ట 18 నుండి 20 వరకు

జయభేరి, డిసెంబర్ 17:

హైదరాబాద్ జనగామ జిల్లా కొడకండ్ల మండలములోని రంగాపురములో అతి పురాతనమైన శివుని కుమారుడయినా అంజనీ కుమారుని అతి పురాతన విగ్రహాన్ని తిరిగి పునః ప్రతిష్ట వేదమూర్తులచే పాలకుర్తి గౌతమ్ శర్మసిద్ధాంతి లచే 18 తేదీనుండి 21వరకు యజ్ఞ హోమాలు జరుపుతున్నట్లు నాగేంద్ర మరియు నవగ్రహ స్థాపన మరియు పూజలు ఉదయము 19/12/2025 రోజున 9:30 నిమిషములకు గణపతి పూజలతో ఇత్యాది హోమములచే జరుగు కార్యక్రమములో 3:30 వరకు జరిపి 20/12/ రోజున శాంతి హోమాలు జరుపుతూ 18 వ తేదీనా దేవతల పూజలు ఊరేగింపు జరుపుతూ మహా కుంబా భిషేకము చేస్తూ దేవతలకు దేవుళ్ళకు ఆహ్వానము పలుకుతూ దేవతల దేవుళ్ళ రాక ఉంటుంది కాబట్టి, కార్యసిద్ధి ఆంజనేయ స్వామి ఆశీర్వాదాలు పొందుకొని తీర్థ ప్రసాదాలు తీసుకొమ్మని భక్తులకు ఈ న్యూస్ ప్రింటు చేస్తున్న పత్రిక యాజమాన్యము కూడా రావాలని వారికీ ఆహ్వానము తెలుపుతూ ప్రతీ ఒక్కరికి అన్ని రకాల అభివృద్ధి జరుగాలని కోరుకుంటూ పింగళి రవి, రంగా పురము.

# ముప్పయి రెండు గంటల దరువు కొలువు కోసము గుండె చెరువు

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 17 :



హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రములో ఏర్పాటు చేసిన నిరుద్యోగ కళాకారుల ఉద్యోగ అవకాశాల కోసము ఆరాటము నిమిత్తము, ముప్పయి రెండు గంటల పాటల నృత్యాల దరువుల సభ, దరువు అంజన్న ఉస్మానియా విద్యార్థి ఉస్మానియా యూనివర్సిటీ జె యే సి నేత రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు అయిన దరువు అంజన్న పోరాటము, ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా పోయినా, ఉద్యోగాలు చేపల్లా నీళ్ళల్లో లేక, ఇసుకలో పొర్లుతున్నాయి అని నీళ్ల ఆశ చూపిన ఎన్నో ప్రభుత్వాలు ఏండమావులను నీళ్లు అని చెప్పి దాట వేసి గొంతు తడుపుడు ఏమో గాని, గొంతు మంటలు ఎక్కువాయే ఎందరో నిరుద్యోగులు రాలిపొయిరి, నిరుద్యోగ ఉద్యోగాలు పట్టించుకోని ఆనాటి ప్రభుత్వాలు కనీసము కన్నెత్తి చూడలేదని, కళాకారుల కోసము కాంగ్రెస్ వచ్చిందని, యిప్పుడు కాంగ్రెస్ హయములో తప్పక న్యాయము జరుగుతుందని ముప్పయి మూడు జిల్లాల వారీగా ఏడు వందల వరకు వచ్చిన జనము, ఇలాంటి చలిలో వచ్చి దరువు వేసిన కళాకారులు,దరువు లేకుంటే భారము లేదని బరువు లేకుంటే ఉద్యోగము అంచు దొరకదని ఆ అంచు కంచులా ఈ సర్కారు తోడుగా నిలిచిందని కళాకారులకు చేయుత నిస్తుందని,తప్పక కళాకారులకు ఉద్యోగాలు వస్తాయని, ఎందరో కళా కారులు ఆనాడు శ్రమతో నిర్వీరామము, దరువులు వేసి తెలంగాణలో ఆడి ఆడి గెలిచి ఉద్యోగాలు లేక ఒడి పోతిమి నాడి సల్లభద్దది కాణి రక్తము చెమట అయి అతుక్కొని పోయింది.

కాని మేము ఏసిన అడుగులే మమ్ములను వెక్కిరించినవి కాని పట్టించుకునే వారే ఆనాడు లేక పోయిరి, రెండువేల పదిహేను చివరి ఉద్యోగము మళ్ళీ మొలక లేదు, ఎక్కడిది అంతా నిర్మానుషము అయిపోయే గాలికి రాలే పరిస్థితి వచ్చే, ఈ దేశములో కళాకారుడు లేకుంటే కాంతి ఉండదని, దేశములో దరువు లేకుంటే ప్రజల బాధల బరువులు ఎలా తెలుపుతారని, కాబట్టి తప్పక భూమికి పునాది ఎంత ముఖ్యమో, దేశానికి సర్కారుకు కళాకారులూ అంత ముఖ్యము, ఉద్యోగాలు కళాకారుల కొరకు కదం తొక్కే సర్కారు ఒక్కటే అని అది ఈ కాంగ్రెస్ కు మాత్రమే సాధ్యమని, దరువు అంజన్న తెలిపారు. ఇందులో పాల్గొన్న కళాకారులు, ఉద్యమకారులు అంతడుపుల నాగరాజు, అనుమూజి వెంకటేష్, ఏపూరి సోమన్న, జయరాజు, మిట్టపల్లి సురందర్, నకరకంటి కిరణ్, రాచకొండ రమేష్, రామంచ భరత్, ఈ ప్రోగ్రాములో పాల్గొన్నారు.



## ఎలాంటి చర్చ లేకుండానే మూడు బిల్లులకు శాసనసభ ఆమోదం

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 17:

విరామం అనంతరం ప్రారంభమైన శాసనసభలో బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు ఆందోళనకు దిగారు. లగచర్ల రైతులను విడుదల చేయాలని, ఈ అంశంపై చర్చకు బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు పట్టుబట్టారు. కానీ స్పీకర్ చర్చకు అనుమతించలేదు. సభ్యుల ఆందోళనల మధ్యనే యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ వర్సిటీ బిల్లు, విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులను సంబంధిత మంత్రులు సభలో ప్రవేశపెట్టారు. ఇక ఈ బిల్లులపై ఎలాంటి చర్చ చేపట్టకుండా.. శాసనసభ ఆమోదం తెలిపింది. మూడు బిల్లులకు ఆమోదం అనంతరం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.. పర్యాటక రంగంపై స్వల్పకాలిక చర్చను ప్రారంభించారు. అయితే లగచర్ల రైతులను తక్షణమే జైలు నుంచి విడుదల చేయాలని బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేస్తున్నారు.



## మృతుల కుటుంబాలకు అండగా ఎఫ్డీసి

జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 17 :

కొల్గురు గ్రామానికి చెందిన భాగగౌని నాగరాజు గౌడ్ గత 5 రోజుల క్రితం మరణించడం జరిగినది. ఈ విషయాన్నీ తెలుసుకున్న బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ నాయకులు వంటేరు ప్రతాప్ రెడ్డి వారి కుటుంబన్ని పరామర్శించి వారికీ 8,000/ రూపాయలు ఆర్థిక సాయం గ్రామ మాజీ ఎంపీటీసీ ఆధ్వర్యంలో అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన కూరాకుల పోచయ్య క్యాన్సర్ వ్యాదితో బాధపడుతున్నందున వారి కుటుంబన్ని పరామర్శించి వారికి 4,000/ రూపాయలు ఇవ్వడం జరిగినది... ఇట్టి కార్యక్రమం లో మాదాసు శ్రీనివాస్, గ్రామ మాజీ ఎంపీటీసీ జ్యోతి స్వామి, గ్రామ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ నరేష్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గొల్ల స్వామి, సత్తాగౌడ్, మల్లేశం గౌడ్, యాదగిరిగౌడ్, మల్లం సురేందర్, కుమ్మరి కిష్టయ్య, భాగగౌని యాదగిరి గౌడ్, గొడుగు సత్తయ్య, అనిల్, గణేష్, కూరాకుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో గురుకులాల సందర్శన



జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 17 :

ప్రజా పాలన వారోత్సవాల భాగంలో TRGPA సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు జాలిగామ నర్సింగరావు ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న 16 గురుకుల హాస్టల్ లో సమస్యల గురించి త్వరలో ప్రతి గురుకుల హాస్టల్ ని తనిఖీ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఏలేశ్వరం రవీందర్ జనరల్ సెక్రటరీ బత్తుల దయాకర్ సోషల్ మీడియా కార్యదర్శి చిట్యాల ఎల్లం కార్యవర్గ సభ్యులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణాన్ని కాపాడండి




జయభేరి, పరవాడ:

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాబోయే జనవరి ఒకటో తారీకు నుండి సింగిల్ యూజె ప్లాస్టిక్ నిషేధించబడినది అని వీధి వీధిలో తిరిగిచూ ప్రజలను, షాపు యజమానులను, చైతన్య పరుచే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పాల్గొని ప్లాస్టిక్ వల్ల ఎన్నో అనర్ధాలు జరుగుతున్నాయని, ప్లాస్టిక్ వాడకం పూర్తిగా మానివేయాలని, ప్లాస్టిక్ వాడటం వలన క్యాన్సర్ వ్యాధులు వచ్చుచున్నాయని, ఇది వరకు క్యాన్సర్ వ్యాధి నూటికి ఇద్దరికి ముగ్గురికి వచ్చేదని, కానీ ఈరోజు ఎన్ని క్యాన్సర్ హాస్పిటల్ పెట్టిన కాళీ ఉండటం లేదని, దీన్నిబట్టి మనం అర్థం చేసుకోవచ్చని, అలాగే చికెన్ సెంటర్లకు వెళ్ళేటప్పుడు బాక్సులు పట్టుకొని వెళ్లి చికెన్ తెచ్చుకోవాలని, మార్కెట్ కి వెళ్ళినప్పుడు నారసంచెలు వాడాలని, ముఖ్యంగా మహిళలు ఎక్కువగా ప్లాస్టిక్ వలన క్యాన్సర్ వ్యాధులకు గురియోగుచున్నారని, దానిని తరిమి కొట్టాలంటే అందరూ ప్లాస్టిక్ ను నిషేధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యకమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు గారు సిబ్బంది, సానిటరీ సెక్రటరీలు, ముఖ్య నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## వాడచీపురుపల్లి, నాయుడుపాలెంలో మేలుకొలుపు కార్యక్రమం




జయభేరి, పరవాడ:

పరవాడ మండలం వాడచీపురుపల్లి మరియు నాయుడుపాలెం పంచాయతీ గ్రామంలో గ్రామ ధార్మిక జట్టు సభ్యులు మరియు పెద్దలు సహకారం తో ధనుర్మాసం సందర్భంగా రెండో రోజు మేలుకొలుపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదయాన్నే భగవంతుని పల్లకిలో గ్రామ పురవీధుల్లో ఊరేగిస్తూ భగవంతుడు గుడిలో నుంచి మా ఇంటి దగ్గరకు వచ్చాడు అని భావించి తనకు తోచిన సహాయం వస్తువు, ధనం, సేవ రూపంలో భగవంతునికి కనీసం పిడికెడు బియ్యం సమర్పించి చేయడం వలన భగవంతుని అనుగ్రహం కలిగి ప్రజలకు మంచి ఆరోగ్యం, గ్రామంలో ఉండే ప్రజలకు భక్తి శ్రద్ధలు ఏర్పాటు తాయి. ధనుర్మాసం లోభగవంతుని నామం జపిస్తూ ఉంటే ఒంటిలో అన్ని రోగాలు మటుమాయం మంచి ఆరోగ్యంగా ఉంటారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు మాతృమూర్తులు, పెద్దలు పూజారులు కూంద్రపు అప్పలనాయుడు (ఆర్ టి సి), కూంద్రపు ముత్యాలు నాయుడు, సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు కడిమి శెట్టి కృష్ణవేణి, డి లక్ష్మి, దుంగల అచ్చితా, అమ్మజి, ప్రసన్న, లక్ష్మి, సత్యవతి, కడిమి శెట్టి శ్రీనివాసరావు ఆర్ టి సి, అయ్యప్ప గురువు స్వామి రాజు, నాలం ఈశ్వరరావు, బంటుపల్లి బాబురావు, చుక్క నాయుడు, కూంద్రపు కనకరావు, కన్నూరు శ్రీను, కూంద్రపు శ్రీరామమూర్తి పరవాడ సబ్ డివిజన్ ధర్మప్రచారక్ వెన్నల అప్పలనాయుడు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి

జయభేరి, విజయవాడ:

రాష్ట్రంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పర్యటించారు. మంగళగిరి ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవానికి హాజరైన ఆమె 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు డిగ్రీలు, నలుగురు విద్యార్థులకు బంగారు పతకాలు అందించారు. గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేశ్, సత్య కుమార్ తదితరులు హాజరయ్యారు. అంతకుముందు గన్నవరం ఎయిర్పోర్టు చేరుకున్న ఆమెకు గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం స్వాగతం పలికారు.

# భూములు ఇవ్వబోమంటే జైల్లో పెడుతారా..

జయభేరి, మేడిపల్లి :

లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన పీర్జాదిగూడ బీఆర్ఎస్ నాయకులు, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి. అరాచక, దుర్మార్గ, ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు నలుపు రంగు కండువాలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... చెయ్యని తప్పునకు, కేవలం తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు, తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం జైల్లో పెట్టించని దుయ్యబట్టారు. తమ భూములు ఇవ్వబోమంటే వారి పై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి, వారిని థర్డ్ డిగ్రీ టార్చర్‌కు గురిచేశారని ఆవేదన వ్యక్తం



చేశారు. వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏదవల్లి రఘువర్ధన్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభుత్, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, ఆంజనేయులు, గడీల జగన్ రెడ్డి, యాసారం శ్రీనివాస్, బుల్లెట్ శంకర్, పింగళి జోగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, బత్తుల కిరణ్, శ్రీరాములు, సరస్వతి, పల్లవి, ఇందిరా, లవణ్య, కళ్యాణి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరిస్తాము

- మంత్రులు కొండ సురేఖ, ఉత్తంకుమార్ రెడ్డి లకు వినతి పత్రం అందించిన నాయకులు

జయభేరి, ములుగు, డిసెంబర్ 17 :

కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామస్తులు సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి కొండ సురేఖ, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిలు హామీ ఇచ్చారు. మంగళవారం మామిడ్యాల సర్పంచ్ పచ్చిమడ్ల నాగరాణి శ్రీనివాస్ గౌడ్ , ఎడ్ల బాబు ఇతర నాయకులతో కలిసి సిద్దిపేట జిల్లా మంత్రి కొండ సురేఖకు వినతి పత్రం అందించారు, ములుగు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం రాజు యాదవ్ బహిలంపూర్ గ్రామ అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి తదితర నాయకులు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ మా గ్రామాల గ్రామ పంచాయితీలను యధావిధిగా కొనసాగించాలని అన్నారు. వ్యవసాయ భూముల కేసులు హైకోర్ట్ లో పెండింగ్ లో ఉండి పై ఉండగా భూములు కొండపోచమ్మ సాగర్ లో ముంచి బలవంతంగా రాత్రి సమయంలో ఇండ్లను కూల్చేసి రేకుల రూమ్ లలో పెట్టి సంవత్సరాలైన నేటికి మా సమస్యలను తీర్చలేదు. కాబట్టి సమస్యను పరిష్కరించాలన్నారు. పూర్తిగా ఆర్అండ్అర్ లు ఇవ్వలేదు కాబట్టి ఇప్పించాలని కోరుతున్నామన్నారు. ఇంక చాల మందికి ప్లాట్లు మరియు ఇండ్లు పూర్తిగా ఇవ్వలేదు. ఒంటరి మహిళల/మగవాళ్లకు వారికి నచ్చిన వారికిచ్చి మిగితా చాలా మందికి ఇవ్వాలని హైకోర్ట్ ఉత్తర్వులున్న



ఇవ్వలేదు కాబట్టి ఇప్పందాలని కోరుతున్నాము. 18 ఏండ్ల పెళ్ళికానీ యువతి/యువకులకు పూర్తి ఆర్అండ్అర్ ప్యాకేజీ ఇవ్వాలని కోరుతున్నాము. కోర్టులో కేసు వేసిన వారికి హైకోర్ట్ ఇవ్వాలని ఆర్డర్ ఇస్తే కనీసం గ్రామంలో ఇచ్చిన మాదిరిగా కూడ ఇవ్వలేదు. ప్యాకేజీలు ఇచ్చిన వారిలో కొందరికీ ఇప్పటి వరకు ప్లాట్లు, కేటాయించలేదు. కొందరికి ప్లాట్లు కిటాయించారు కానీ రిజిస్ట్రేషన్ చేయలేదు. కొందరికి ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసిన భౌతికంగా చూపించలేదు, కొందరికి కేటాయించి రిజిస్ట్రేషన్ చేసిన ప్లాట్ల స్థలాల్లో భూసేకరణ వివాదాలున్నాయి. ఇప్పటి వరకు పరిస్కరించలేదు కొందరికి ఇండ్లు రిజిస్ట్రేషన్ చేశారు కానీ గత ప్రభుత్వంలో అక్రమంగా వచ్చి ఇండ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి రిజిస్ట్రేషన్ చేసిన వారికి భౌతికంగా ఇవ్వలేదన్నారు. కొందరికి ఇండ్ల స్టెక్చర్ల పరిహారాలు పూర్తిగా ఇవ్వలేదు. కొందరికి ఇండ్ల దగ్గర ఉన్న ఇంటి అడుగుస్థలం. పరిహారం ఇవ్వలేదు. కొందరికి ఇండ్ల దగ్గర ఉన్న స్టక్చర్ల పరిహారాలు పూర్తిగా ఇవ్వలేదు. కొందరి భూముల పరిహారాలు ఇవ్వలేదు. కోర్టులో ఉన్న కేసుల పరిష్కారణ కొరకు చొరవ చూపలేదు. భూములకు పరిహారాలు ఇచ్చి భూముల వద్ద ఉన్న స్ట్రక్చర్ల పరిహారాలు పూర్తిగా ఇవ్వలేదు. కొన్ని అసైన్డ్ / లావుని పట్టా పట్టా భూముల పరిహారాలు మరియు భూముల వద్ద ఉన్న స్టక్చర్ల పరిహారాలు పూర్తిగా ఇవ్వలేదు. పునరుపాది తీపునిరావాస కల్పనలో భాగంగా కొందరికి ఆర్అండ్అర్ చెక్కులు ఇవ్వలేదు. కొన్ని కుటుంబాలను పిడిఎఫ్ గుర్తించి కూడ వారి పిల్లలకు ఆర్అండ్అర్ చెక్కులు ఇవ్వలేదు. కొందరికి ఇండ్ల నిర్మాణానికి ఇచ్చే 5,04,000/ ఇవ్వలేదని. ఇలా ఇవ్వాల్సిన అన్ని చెక్కులను చట్ట ప్రకారం వడ్డీ కలిపి ఇప్పించాలని కోరుతున్నామన్నారు. నేటికి సమస్యలు పరిష్కరించకుండా మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల సంక్షేమం

- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్

జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 17 :

గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 6, 7, 12 వ వార్డులలో స్థానిక ఇంద్రమ్మ కమిటీ సభ్యులతో కలిసి సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సర్దార్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాదు చేతలలో చూపించే ప్రభుత్వమని ఎన్నికలలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలలో ఇంద్రమ్మ గృహ నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల రుణాలు ఇవ్వటానికి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించడం జరుగుతుందని గతంలో కేవలం మాటలకే పరిమితమయ్యాయని అరచేతిలో స్వర్గం చూపించడం తప్ప వాళ్లు చేసింది ఏమీ లేదని పేర్కొన్నారు.ఓ ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ వాళ్ళ హయాంలో కట్టించిన ఎల్లప్పుడు రంగులు వేసి ఇస్తున్నామని చెప్పటం సిగ్గుపడాలి మీరు కట్టినట్టువంటి ఇళ్లను ఎందుకు పంచడానికి చేతకాలేదని ప్రశ్నిస్తున్నాం అలాగే యువతకు ఉద్యోగాల విషయంలో కూడా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు వాళ్ల నోటిఫికేష



న్లుకు ఎగ్జామ్స్ పెడుతున్నారని మాట్లాడడం చూస్తుంటే జాలి వేస్తుంది వాళ్లు గతంలో నోటిఫికేషన్ ఇచ్చి చేతులు దులుపుకోవడం తప్ప చేసింది ఏముందని ఫస్ట్ ఇస్తున్నాం నోటిఫికేషన్లు ఇచ్చి కోర్ట్ లలో కేసులు వేయించడం, పేపర్ లీకేజీలు చేయడం తప్ప ఉద్యోగ నియమాకాలు చేయాలని ధ్యాస వాళ్లకు లేకపాయె అదే రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పుడు చిత్తశుద్ధితో అన్ని పోటీ పరీక్షలు విజయవంతంగా నిర్వహించడం కొన్ని ఉద్యోగ నియామకాలు కూడా చేయడం జరిగిందని ఇంకా చేస్తూనే ఉంటామని ప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దక్కింది. ఇంకనైనా ప్రతిపక్షాలు గాలి మాటలు మాట్లాడటం మానుకోవాలని పని చేసే రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రజల సరైన బుద్ధి చెప్తారని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు, గాడేపల్లి శ్రీనివాస్, నేత నాగరాజ్, అజ్గర్, చెప్పాలా శేఖర్, గాజుల శీను, సురేష్, అరుణ్, కృష్ణ, మహంకాళి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఔటర్ రింగు రోడ్డు పై మరో ప్రమాదం

జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 17 :

గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామ శివారులోని గజ్వేల్ ఔటర్ రింగు రోడ్డు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదం మరువకముందే మంగళవారం మరో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సికింద్రాబాద్ నుంచి సిద్దిపేటకు వెళ్తున్న సిద్దిపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు జగదేవపూర్ మండలం మునిగడప గ్రామం నుండి మేకలతో కూడిన అశోక్ లేలాండ్ వాహనం దౌల్తాబాద్ మండలం తిరుమలాపూర్ గ్రామానికి వెళ్తున్న క్రమంలో రిమ్మనగూడ వద్ద గల గజ్వేల్ ఔటర్ రింగ్ రోడ్డుపై బస్సును ఢీ కొట్టడంతో అశోక్ లేలాండ్ వాహనంలో ఉన్న ప్రయాణిస్తున్న ఆసిఫ్ (30) సుధీర్(25) నవీన్ (22) సాజిత్ (28) నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వారంతా



మునిగడప గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గాయపడ్డ క్షతగాత్రులను చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో అశోక్ లేలాండ్ వాహనం అదుపుతప్పి గుంతలో కూరుకుపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని, బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ప్రాణాపాయం నుంచి బయట పడ్డారని ప్రయాణికులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తుమని తెలిపారు.



## వైజాగ్ మీడియా క్రికెట్ టోర్నీలో వారియర్స్ పై వెబ్ టైగర్స్ ఘన విజయం

జయభేరి, పరవాడ:

సమాజ సేవలో నిరంతరం బిజీగా గడుపుతూనే మరోవైపు జర్నలిస్టుల క్రీడలు నిర్వహించుకోవడం అభినందనీయమని జీవీఎంసీ స్పోర్ట్స్ ఆఫీసర్ ఈపి అప్పల రాజు అన్నారు. విశాఖ మీడియా క్రికెట్ టోర్నమెంట్ సోమవారం జీవీఎంసీ ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ప్రారంభమైన విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం వారియర్స్ కి వెబ్ టైగర్స్ మధ్య సూపర్ నాకౌట్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్లో వెబ్ టైగర్స్ టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకుంది. మొదటగా బ్యాటింగ్ ప్రారంభించిన వెబ్ టైగర్స్ 18 ఓవర్లకు 132/7 పరుగులు చేసి వారియర్స్ ముందు భారీ లక్ష్య చేదన ఉంచారు. వారియర్స్ లక్ష్య చేదనలో 18 ఓవర్లకి 129/7 కుప్పకూలారు. ఈ సూపర్ నాకౌట్ మ్యాచ్లో వెబ్ వారియర్స్ 3 పరుగులతో వారియర్స్ పై విజయం సాధించి తర్వాత మ్యాచ్ కి అర్హత సాధించింది.

## గ్రామాల్లో సుస్థిర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- సుస్థిర అభివృద్ధి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్లు, సచివాలయం సిబ్బంది




జయభేరి, పరవాడ:

మండలంలో అన్ని గ్రామా ల్లో సుస్థిర అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీఓ శ్యామ్ సుందర్ పేర్కొన్నారు. మంగళవారం పరవాడ ఎంపీడీఓ కార్యాలయ సభాభవనంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై జరిగే రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ఎంపీడీఓ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ శిక్షణలో పంచాయతీలోని గ్రామాల అభివృద్ధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మా ఊరి రహదారిని బాగు చెయ్యండి మహా ప్రభో



జయభేరి, పరవాడ:

అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం నాయుడుపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న గంగు నాయుడుపాలెం గ్రామం నుండి వెంకటపతి పాలెం గ్రామమునకు వెళ్ళు రహదారి రాళ్లు తేలి అటుగా ప్రయాణం చెయ్యడానికి ప్రజలు చాలా ఇబ్బందికి గురవ్వుతున్నారు. ఈ రహదారి మెటల్తో ఉండడంతో దానిని సిమెంటు రోడ్డు గా మార్చాలని గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నోసార్లు నాయుకులకు, అధికారులకు గ్రామస్థులు తెలియపరిచిన దాని పై చర్యలు తీసుకొన్న ధాకాలు లేవు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో అయ్యిన రెండు గ్రామాల ప్రజల మోరను ఆలకించి మెటల్ రోడ్డును సిమెంట్ రోడ్డు గా పల్లె పండగ కార్యక్రమంలో ఈ రహదారి పనులు పూర్తిచేసి ప్రజలు ఇబ్బందులు తొలిగే విధంగా స్థానిక నాయుకులు, ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు, ఉత్తరాంధ్ర బీసీ ఉపాధ్యక్షుడు కె.కృష్ణం నాయుడు కోరుతున్నారు.

# రైతులపై రేవంత్ సర్కార్ క్షమాపణలు చెప్పాలి

- రజాకార్లను తలదన్నే రీతిలో కాంగ్రెస్ పాలన
- కొడంగల్‌లో ఫార్మా కం పెనీ కోసం అర్ధరాత్రి లైట్లు ఆర్పించి, గిరిజన మహిళలపై పోలీసులతో దాడులు.
- లగచర్ల తాండాలో ప్రజలను చిత్రహింసలకు గురిచేసిన పోలీసులు
- గిరిజన పేదల భూములు లాక్కుని నీ కుటుంబానికి కట్టబెట్టడానికి సిగ్గులేని ప్రభుత్వం
- ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం



జయభేరి, దేవరకొండ :

రైతులపై రేవంత్ సర్కార్ పెట్టిన అక్రమ కేసులు ఉప సంహరించుకొని, క్షమాపణలు చెప్పాలి అని నల్ల గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు.గురువారం లగచర్ల రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు దేవర కొండ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా నికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భం గా మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు మాట్లాడుతూ....... రజాకార్లను తలదన్నే రీతిలో కాంగ్రెస్ పాలన అని అన్నారు.కొడంగల్‌లో ఫార్మా కంపెనీ కోసం అర్ధరాత్రి లైట్లు ఆర్పించి, గిరిజన మహిళలపై పోలీసులతో దాడులు చేశారు అని అన్నారు. గచర్ల తాండాలో ప్రజలను చిత్రహింసలకు గురిచేసిన పోలీసులు అని తెలిపారు.గిరిజన పేదల భూములు లాక్కుని నీ కుటుంబానికి కట్టబెట్టడానికి సిగ్గులేని ప్రభుత్వం అని అన్నారు.ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం అయింది అని అన్నారు.12 నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చింది అని ఆయన అన్నారు బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడ్లు ఎక్కారంటే ఆ ఘనత రేవంత్ రెడ్డిదే అని తెలిపారు.కేసీఆర్ గారు బతుకమ్మ పండుగ వేల చీరెలు ఇచ్చిండు. కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు ఇచ్చిండు, చెరువుల్లో చేపలు వేసిండు. గొర్రెలు ఇచ్చిండు కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయి అని అన్నారు. నేడు 10వేలు, రేపయితే 15వేల రైతు భరోసా అన్నరు. ప్రజలు నమ్మితే నట్టేట ముంచారు.కరోనా సమయం లోనూ కేసీఆర్ గారు రైతు బంధు ఆపలేదు మంత్రుల, ఎమ్మెల్యేల జీతాలు ఆపి మరీ రైతులకు రైతు బంధు ఇచ్చిండు అని తెలిపారు.

ఇప్పుడు కరోనా లేదు ఎందుకు రైతు బంధు పడలేదు 15వేలు పడలేదు, కేసీఆర్ ఇచ్చే పది వేలు పడలేదు రైతులను ఘోరంగా మోసం చేశారు అని అన్నారు.రైతు బంధు కింద 11 విడతల్లో 72వేల కోట్ల రూపాయలు ఇచ్చిండు కేసీఆర్ గారు అని గుర్తు చేశారు మహిళ లకు 2500 అన్నడు. ప్రతి మహిళకు 30వేల బాకీ పడ్డడు అని తెలిపారు.బతుకమ్మ చీరెలు అన్నడు, 500 ఇస్తడు అన్నడు ఎగ్గొట్టిండు అని అన్నారు వృద్ధులకు 4వేల పింఛన్ ఇస్తా అని మాట తప్పిండు ఇచ్చే రెండు వేల పింఛన్ కూడా రెండు నెలలు ఎగ్గొట్టిండు అని గుర్తు చేశారు.పింఛన్లు దగా రైతులకు బోనస్ దగా, రుణమాఫీ దగా,తులం బంగారం దగా,విద్యార్థులకు జాబ్స్ దగా,మహిళలకు 2500 దగా, అన్నీ దగా ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రెడ్డి చీఫ్ మిని స్టర్ కాదు, చీటింగ్ మ్యాన్ అన్ని పంటలకు బోనస్ అని మోసం చేసిండు అని ఆయన తెలిపారు.ఓట్ల ముందు డిసెంబర్ 9 తారీఖు రుణమాఫీ అన్నడు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఆగస్టు 15నాటికి పూర్తి చేస్తా అన్నడు అని గుర్తు చేశారు.దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు.రుణమాఫీ డిసెంబర్ 9, 2024వరకు చేస్తా న ని ఇప్పుడు అంటున్నారు, అది కూడా 3లక్షల మందికే అట ఈ రుణమాఫీ పైసలన్నా పడ్డయి అంటే బీఆర్ఎస్ పార్టీ నిలదీయడం వల్లనే అని ఆయన గుర్తు చేశారు. లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అనేది పెద్ద మోసం నిరు ద్యోగ యువత పై అరాచకం చేస్తున్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులకు రాజ్యాంగా ఫలాలు దక్కకూ డదా రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగం పట్టుకొని తిరుగుతాడు, రేవంత్ మాత్రం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నడు రాహుల్ గాంధీ ఎక్కడున్నావు, ఆరు గ్యారెంటీల బాధ్యత నాది అని చెప్పిన సోనియా గాంధీ ఎక్కడున్నారు. అధికారం వచ్చాక పత్తా లేకుండా పోయారు.కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామ గ్రామాన చర్చలు పెట్టాలి. ప్రజలు, రైతులు, యువత అందరికీ అర్థమయ్యేలా వివరించాలి అని పిలుపు నిచ్చారు. మూసీ సుందరీకరణకు లక్షా 50వేల కోట్లు ఖర్చు చేస్తరట సుందరీకరణ వెనుక ఉన్న ముసుగు ఏమిటి ప్రభుత్వ పథకాల అమలుకు, పేదలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే పైసలు లేవంటాడు, మూసీకి లక్షా 50వేల కోట్లు అంటడు అని అన్నారు.



## ప్రమాదాల తీవ్రతను నివారించే శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

జయభేరి, పరవాడ:

ఫార్మా ఇతర సంబందించిన రసాయన పరిశ్రమాలలో సంభవించే ప్రమాదలా నివారణ పై జిల్లా పోలీస్ శాఖ వారికి ఎం.ఏ.ఎస్.అర్.ఎం సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధిగా అన కాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లా డుతూ ఫార్మా కంపెనీ మరియు ఇతర రసాయనాల సంబంధిత పరిశ్రమలలో ఎటువంటి ప్రమాదలు సంభవించిన మొట్టమొదటిగా ప్రజలు పోలీసులనే సం ప్రదిస్తారని ప్రాణాలను రక్షించే ఈ శిక్షణలో ప్రతి ఒక్కరూ పాల్గోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలకు పోలీసులు సులువుగా నివారించగలు గుతారు గాని, పరిశ్రమలలో జరిగే అగ్ని ప్రమాదాల నివారణకు ప్రత్యేక శిక్షణ లేకపోతే ఇతరులను రక్షించ లేకపోవడమే కాక, తమ ప్రాణాలకు ముప్పు కలు గుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ శాఖ అధికారులు,లారస్ లాబ్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ శ్రీనివాసరావు,సేఫ్టీ విభాగం హెడ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత పెన్షనర్స్ డే నిర్వాహనకు దాతల ఆర్థిక సహకారం




జయభేరి, దేవరకొండ :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ సేవాసదనం నందు ఈ నెల 19వ తేది గురువారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు సంఘం సభ్యులు పి ఎస్ టి లు పేర్కొన్నారు.అఖిల భారత పెన్షనర్స్ డే నిర్వాహణకు సంఘ సభ్యులు, సన్మాన గ్రహీతలు పి.వెంకన్న, జి.దామోదర్, ఎం.నారాయణ రెడ్డి, ఎం .పర్వతరెడ్డి, ఎన్.వాసుదేవమ్మ, టి.కమల, డి మోహనరావు, గంధం వసంత,బి సత్యనారాయణ తదితరులు ఆర్థికంగా సహకరిస్తునందులకు అధ్యక్షులు తాడి శెట్టి నరసింహ,కార్యదర్శి అంకం చంద్రమౌళి కృతజ్ఞతలు తెలిపారు. కోశాధికా రి పంగునూరు లింగయ్య మాట్లాడుతూ పెన్షనర్స్ డే నిర్వాహణకు కార్యవర్గం, కార్యవర్గం సభ్యులు, శ్రేయోభిలాషులు పాలుగోని కార్యక్రమం విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకుల పల్లి ఐజాక్, పి శాంతకుమారి,కార్యనిర్వాహక కార్యదర్శి ఎండీ యూసుఫ్ షరీఫ్, గంధం వసంత, ప్రచార కార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి,ఆడిటర్స్ వనం బుచ్చయ్య, కే చెన్నయ్య కార్యవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



జయభేరి, దేవరకొండ :

భారతీయ జనతా పార్టీ దేవరకొండ మండలం పాత్లావత్ తండా (55) బూత్ అధ్యక్షునిగా నరేందర్ ఎల్లారెడ్డి బాయి (56) బూత్ అధ్యక్షునిగా చిత్తారి తిరుపతి నీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు అంకురి నర్సింహా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ ఎదుగుదలకు బూత్ అధ్యక్షుడే కీలకం అని రాబోయే రోజుల్లో తెలంగాణ లో బీజేపీ దే అధికారంలో రావడానికి కృషి చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ లో గెలవడం కోసం అనేక హామీలు 100 రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పి సంవత్సరం గడుస్తున్న హామీలు నెరవేర్చ కుండా తెలంగాణ ప్రజానీకానికి మోసం చేసింది అని రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నేనావత్ రాము నాయక్, శ్యామ్ , లక్ష్మణ్, రవీందర్, తిప్పర్తి లక్ష్మణ్, పెద్దయ్య, అంజి, తదితరులు పాల్గొన్నారు.



## కబడ్డీ క్రీడాకారులకుకు టీ షర్ట్స్ పంపిణీ

- అటికం రవీందర్ కబడ్డీ హసన్ పర్తి జోనల్ చైర్మన్
- అటికం ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీ షర్ట్స్ పంపిణి

జయభేరి, హన్మకొండ, డిసెంబర్ 17:

అటికం ఫౌండేషన్ చైర్మన్, హసన్ పర్తి కబడ్డీ అసోసియేషన్ జోనల్ చైర్మన్ అటికం రవీందర్ ఆధ్వర్యంలో పరకాలలో జరు గుతున్న సిఎం కప్ క్రీడలలో పాల్గొన్న కబడ్డీ క్రీడాకారులైన బాల బాలికలకు అటికం ఫౌండేషన్ తరుపున చైర్మన్ అటికం రవీందర్ టీ షర్ట్స్ అందజేయడం జరిగింది. ఈ క్రీడా పోటీలలో హసన్ పర్తి జోనల్ టీం ద్వితీయ బహుమతి గెలుచుకోవడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో చైర్మన్ రవీందర్ తో పాటుగా నేతాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం రమేష్, సీనియర్ కబడ్డీ ప్లేయర్ చెట్లపల్లి లింగమూర్తి, సంగాల విక్టరీబాబు, కొండపాల కల దేవరరాజ్, గుంజ సాయికుమార్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్ ను సందర్శించిన ఎస్ఎఫ్ఐ నాయకులు




జయభేరి, పరకాల, డిసెంబర్ 17:

ఎస్ఎఫ్ఐ పరకాల మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పరకాల మండలం మల్లక్కపేట లోని సాంఘిక సంక్షేమ హాస్టల్ ను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం ప్రిన్సిపల్ తో మాట్లాడి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రా ష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థులు తీవ్రమైన ఇబ్బంది లకు గురవుతున్నారని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ మండల నాయకుడు హేమంత్ పరకాల పట్టణ కార్యదర్శి కోగీల సాయి తేజ యశ్వంత్ బొచ్చు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ లోని నారాయణ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థి ఆత్మహత్య

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 17:

రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లోని నారాయణ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఏడో తరగతి విద్యార్థి లోహిత్ రెడ్డి రాత్రి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఫిజిక్స్ ఉపాధ్యాయుడు క్లాస్ రూమ్ లో క్లాస్ లీడర్ తో కొట్టించడంతో పాటు ఉపాధ్యాయుడు వేధింపులకు గురి చేయడంతో విద్యార్థి మృతి చెందాడని బంధువులు ఆరోపణలు చేస్తున్నారు. విద్యార్థి మృతి చెందిన విషయం పోలీసు వారు చెప్తే కానీ తమకు తెలి యలేదని ఇప్పటికి కూడా స్కూల్ యాజమాన్యం ఏం జరిగిందో చెప్పట్లేదని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వి ద్యార్థి స్వస్థలం వనపర్తి జిల్లాగా గుర్తించారు.

# అజం జాహి కార్మిక భవన స్థలం జోలికి వస్తే ఊరుకునేది లేదు

- ఎర్రబెల్లి ప్రదీప్ రావు
- ముఖ్యమంత్రి హైడ్రా పేరుతో పేద ప్రజల పొట్టగొడుతున్నారు
- జిల్లా మంత్రి కార్మికుల భవన స్థలం కబ్జాను సమర్థిస్తూ పొట్టగొడుతున్నారు
- ఇదేనా తెలంగాణకు, వరంగల్ కు కావలసిన మార్పు




జయభేరి, వరంగల్, డిసెంబర్ 17:

అజం జాహి కార్మిక భవన స్థలం కబ్జాను ఖండిస్తూ మంగళవారం స్థలం యొక్క ప్రాం గణాన్ని పరిశీలించిన నగర మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వరరావు , మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ , మాజీ జిల్లా అధ్యక్షులు వంగాల సమ్మిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్‌షా, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రదీప్ రావు మాట్లాడుతూ.. వరంగల్ కార్మికుల సభలు సమావేశాలకు గత 75 సంవత్సరాలుగా ఉపయోగపడ్డా అజం జాహి కార్మిక భవన స్థలం కబ్జాకు గురి కావడం చాలా బాధాకరం, అజం జాహి కార్మిక భవన ప్రాంగణంలో సోమవారం వాణిజ్య భవన సము దాయానికి భూమి పూజ చేయడం జరిగింది. వరంగల్ నగరంలో ప్రముఖ బట్టల వ్యాపార వేత్త ఆధ్వర్యంలో నిర్వహించిన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ముఖ్యఅతిథిగా హాజరు కావడాన్ని తప్పుపట్టారు. గత బిఆర్ఎస్ ప్రభు త్వ పాలనలో కార్మికుల భవనం కబ్జాకు గురి కావడంతో అప్పుడు మాజీ ఎమ్మెల్సీ మురళీధర్ రావు వారికి అండగా ఉండాలని చెప్పి ఇప్పుడు కబ్జాలకు పాల్పడ్డ వ్యక్తుల చంకన చేరి ఏకంగా భవన నిర్మాణానికి భూమి పూజకు రావడం ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు కార్మికులు పైసా పైసా కూడబెట్టి 75 సంవత్స రాలు క్రితం నిర్మించుకున్న కార్మిక భవనాన్ని కూల్చి కమర్షియల్ కాంప్లెక్స్ కట్టడాన్ని కార్మిక భవన పరిరక్షణ కోసం భారతీయ జనతా పార్టీ పక్షాన కార్మికులకు, కార్మిక సంఘాలను, ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమిస్తానని ప్రకటించారు. ఈ యొక్క కార్మిక భవన స్థలా న్ని కబ్జా చేసి కొనుగోలు చేసిన అని అంటున్న ప్రముఖ బట్టల వ్యాపారవేత్త ఇప్పటికైనా మంచి మనసుతో ఆ స్థలాన్ని తిరిగి కార్మికుల సంక్షేమ భవనం కోసం ఇవ్వవలసిందిగా ఈ సందర్భం గా వారు కోరారు.

# రైతులు దేశద్రోహులా?

- చేతులకు సంకెళ్ళు వేసి దేశద్రోహుల్లా చిత్రీకరించడం సిగ్గుచేటు
- లగచర్ల రైతన్నలను కాపాడాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండి రజనీ కుమార్




జయభేరి, హసన్ పర్తి, డిసెంబర్ 17:

వరంగల్ మున్సిపల్ పరిధిలో 66వ డివిజన్ కేం ద్రంలోని హసన్ పర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండి రజిని కుమార్ 66వ డివిజన్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన మండల అధ్యక్షులు బండి రజిని కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సొంత నియోజ కవర్గం లగచర్ల రైతులపై చేస్తున్న అరాచకాల నుండి కాపాడాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వ కుంట్ల తారక రామారావు పిలుపు మేరకు మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్ర హానికి లగచర్ల రైతులను కాపాడాలని కోరుతూ వినతి పత్రాన్ని అందచేయడం జరిగింది. పరి శ్రమల నెపంతో రైతుల నుండి బలవంతంగా భూములను లాక్కోవాలని చుసిన వారిపై రైతులు తిరగబడితే వారిని అరెస్ట్ చేయడం, అన్నం పెట్టె రైతన్న గుండెపోటుకు గురైతే ఆసు పత్రికీ ఒక దేశాద్రోహిలా, ఉగ్రవాదుల మాదిరి చేతులకు బేడీలు వేసి తీసుకురావడం రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలనకు నిదర్శనం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకీ వచ్చి సంవత్సర కాలం అయినప్పటికి వాటిని నెరవేర్చకపోగా రేవంత్ రెడ్డి పాలన ప్రజా వ్యతిరేక, రైతు వ్యతి రేక, కార్మిక వ్యతిరేక, విద్యా వ్యతిరేక విధానా లను అనుసరిస్తూ, రాష్ట్రంలో ఒక విద్వాంస పాలన నడుస్తుందని అన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కూని చేసే విదంగా కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేస్తుంది. లేకపోతే మీ అరాచక పాలనను బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఎక్కడికి అక్కడ ఎండగడుతూనే ఉంటాం అని అన్నారు. భారత రాజ్యాంగాన్ని అగౌరవపరు స్తూ చెస్తున్న నీ పాలన రాష్ట్రానికి తీరని మచ్చ అని, త్వరలోనే కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడి రైతులకు అన్ని విధాలా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు హన్మ కొండ జిల్లా ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, గుగులోతు రాజు నాయక్, బోడ యుగంధర్ సొసైటీ డైరెక్టర్లు కర్ణాకర్ రెడ్డి, పాడి మల్లారెడ్డి, నద్దునూరి నాగరాజు, పోతరాజు ప్రభాకర్ , పోతరాజు చిన్నస్వామి, వెలిగేటి రాజారెడ్డి ,బండి సాంబయ్య, గరిగ మురళి, పార్టీ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ క్రీడలను ప్రారంబించిన కుడా ఛైర్మన్



జయభేరి, హన్మకొండ, డిసెంబర్ 17:

హన్మకొండ జిల్లా కేంద్రంలోని జేఎన్ఎస్ స్టేడి యంలో జిల్లా స్థాయి సిఎం కప్ 2024 క్రీడా పోటీలను వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి లు కలిసి ప్రారంబించారు. దాదాపుగా 300 మంది విద్యార్థులు క్రీడా పోటీలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించటానికి రాష్ట్ర ప్రభుత్వం సిఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తోందని, పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చాటాలని కోరారు. జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయి సిఎం కప్ పోటీల్లో ప్రతిభ చాటి, విజేతలుగా నిలవాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో హనుమకొండ డిఎస్వో అశోక్, సిపి అంబర్ కిశోర్ జా, కలెక్టర్ సత్య శారదా దేవి, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, గ్రంధాలయ ఛైర్మన్ అజీజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరద రాజేశ్వర్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్కీ డ్రా ద్వారా ముగ్గురిని ఎంపిక

- డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు



జయభేరి, దేవరకొండ :

ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో నడుస్తున్న డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళలను లక్కీ డ్రా ద్వారా ముగ్గురిని ఎంపిక చేసినట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు మంగళవారం తెలిపారు. 1.కే సుజాత, గ్రీన్ పార్క్ కాలనీ, హైదరాబాద్. 2.ఎండి షకీలా, నల్గొండ. 3.ఎస్. మల్లమ్మ, ఫకీర్ పురం, పీఏపల్లి మండలం. విజేతలుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ.. డిపో పరిధిలోని డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళలకు ప్రతి 15 రోజులకు ఒకసారి లక్కీ డ్రా ద్వారా ముగ్గురిని ఎంపిక చేసి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. మహిళా ప్రయాణికులు బస్సుల్లో ఏర్పాటు చేసిన గిఫ్ట్ బాక్స్ ల్లో టికెట్ వెనకాల పేరు ఫోన్ నెంబర్ రాసి వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.




# అందాల రాక్షసి

ఇండస్ట్రీలో 90శాతం సక్సెస్ రేట్ ఉన్న కథానాయిక సంయుక్త మీనన్. రాశి కన్నా వాసి ముఖ్యమన్నట్టు ఆచితూచి సినిమాలను ఎంచుకుంటూ ముందుకెళ్తున్నది ఈ మలయాళ మందారం. ప్రస్తుతం సౌత్‌లో అన్ని భాషలూ కలిపి ఓ అరడజను సినిమాలు ఈ అమ్మాయి చేతిలో ఉన్నాయి. ఇదిలావుంటే.. ఇటీవలే ఓ తెలుగు సినిమాకు ఈ ముద్దుగుమ్మ పచ్చజెండా ఊపేసిందట. పైగా అది లేడీ ఓరియెంటెడ్ సినిమా అని సమాచారం. రాజేష్ దండా నిర్మిస్తున్న ఈ చిత్రానికి యోగి దర్శకుడు. ఈ సినిమాకు 'రాక్షసి' అనే టైటిల్‌ని అనుకుంటున్నారట. ఫిల్మ్‌ఛాంబర్‌లో ఈ టైటిల్‌ని రిజిస్టర్ కూడా చేయించినట్టు తెలుస్తున్నది. ఇందులో సంయుక్త పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనుందని వినికిడి. పేరుకు తగ్గట్టే వైల్డ్‌గా ఈ పాత్ర బిహేవ్ చేస్తుందట. అందుకే ఈ కథకు 'రాక్షసి' అనే టైటిల్ అనుకుంటున్నారు. ఈ సినిమా నిర్మాణంలో కూడా సంయుక్త భాగస్వామిగా ఉంటారని తెలుస్తున్నది.





## డెకాయిట్‌కు జోడీగా..

అడివి శేష్ కథానాయకుడిగా రూపొందుతోన్న పాన్ ఇండియా యాక్షన్ డ్రామా 'డెకాయిట్'. షనైల్ డియో దర్శకత్వంలో సుప్రియ యార్లగడ్డ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. సునీల్ నారంగ్ సహ నిర్మాత. తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్రానికి అడివి శేష్, షానీల్ డియో కలిసి కథ, స్క్రీన్‌ప్లే అందించారు. మంగళవారం అడివి శేష్ పుట్టిన రోజు సందర్భంగా 'డెకాయిట్' వరల్డ్‌లోకి కథానాయిక మృణాల్ ఠాకూర్‌ని స్వాగతిస్తూ, అడివి శేష్, మృణాల్ ఠాకూర్ పాత్రల మధ్య కెమిస్ట్రీని ప్రజెంట్ చేస్తూ రెండు పోస్టర్లని మేకర్స్ విడుదల చేశారు. తనకు ద్రోహం చేసిన తన ఎక్స్ లవర్‌పై ప్రతీకారం తీర్చుకునే వ్యక్తి కథగా 'డెకాయిట్' రూపొందుతున్నదని, మనసులకు హత్తుకునే ప్రేమకథతో కూడిన ఉద్వేగపూరిత యాక్షన్ ఎంటర్టైనర్ ఇదని, మృణాల్ తన కెరీర్‌లోనే ప్రత్యేకమైన పాత్ర చేస్తున్నదని అడివి శేష్ తెలిపారు. 'డెకాయిట్'లో భాగం అవుతున్నందుకు మృణాల్ ఠాకూర్ ఆనందం వెలిబుచ్చింది.

# లాపతా లేడీస్ ఔట్..

## ఆస్కార్స్ రేసులో సంతోష్

లాస్ ఏంజిల్స్: ఆస్కార్స్ రేసు నుంచి హిందీ చిత్రం లాపతా లేడీస్ ఔటైంది. 97వ అకాడమీ అవార్డుల కోసం భారత్ నుంచి బెస్ట్ ఇంటర్నేషన్ ఫీచర్ క్యాటగిరీలో ఎంట్రీ ఇచ్చిన ఆ సినిమా తుది జాబితా నుంచి తప్పుకున్నది. కిరణ్ రావు డైరెక్షన్ చేసిన ఈ ఫిల్మ్‌కు ఆస్కార్స్ షార్ట్ లిస్టులో చోటు దక్కలేదు. 15 చిత్రాల షార్ట్ లిస్టు నుంచి అయిదింటిని తుది రేసుకు ఎంపిక చేస్తారు. అయితే 15 చిత్రాల లిస్టును బుధవారం అకాడమీ ప్రకటించింది. లాపతా లేడీస్ ఆ లిస్టులో లేకున్నా.. ఇండియాకు చెందిన ఫిల్మ్‌మేకర్ సంధ్యా సూరి తీసిన సంతోష్ అనే చిత్రానికి షార్ట్ లిస్టులో చోటు దక్కింది. ఈ ఫిల్మ్ యూకే తరపున ఆస్కార్స్‌కు ఎంట్రీ ఇచ్చింది. ఈ ఫిల్మ్‌లో ఇండియన్ స్టార్స్ షాహనా గోస్వామి, సునితా రాజ్వార్ నటించారు. వేవ్స్ (చెక్ రిపబ్లిక్), ద గర్ల్ విత్ ద నీడిల్ (డెన్మార్క్), ద ఎమిలియా పెరిజ్ (ఫ్రాన్స్), ఐయామ్ స్టిల్ హియర్ (బ్రెజిల్), యునివర్సల్ ల్యాంగ్వేజ్ (కెనడా), ఫ్రమ్ గ్రౌండ్ జీరో (పాలస్తీనా), సీడ్ ఆఫ్ ద సాక్రెడ్ ఫిగ్ (జర్మనీ), టచ్ (ఐస్‌ల్యాండ్), నీక్యాప్ (ఐర్లాండ్), వెర్మిగ్లో (ఇటలీ), ఫ్లో (లత్వియా), ఆర్మండ్ (నార్వే), దహోమే (సెనిగల్), హౌ టు మేక్ మిలియన్స్ బిఫోర్ గ్రాండ్‌మా డైస్ (థాయిలాండ్) చిత్రాలు ఇంటర్నేషనల్ ఫీచర్ కేటగిరీలో పోటీపడుతున్నాయి. జనవరి 17వ తేదీన తుది ఆస్కార్ నామినేషన్లు ప్రకటించనున్నారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com